PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 38, సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 29 - మార్చి - 2026 , వెల రూ.5/-



## చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది నాదెండ్ల మనోహర్

- ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణం
- రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారు
- అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయం
- మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టాయి

# రాజధానిగా అమరావతికి మరింత చట్టబద్ధత...

## జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఉంది

- అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు
- అమరావతి చట్టబద్ధ తీర్మానం పెట్టాలంటున్న వైసీపీ ముందు శాసనసభకు రావాలి
- అసెంబ్లీ గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేదు
- అమరావతి చట్టబద్ధతకు అన్ని పార్టీల మద్దతు





అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా ‘అమరావతి‘ని గుర్తించేలా చారిత్రాత్మక తీర్మానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాజధాని ‘అమరావతి‘కి మిగతా.. 2లో

## తమిళనాడు ఎన్నికలు: డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల.. పన్నీర్‌సెల్వంకు టికెట్



ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సిట్టింగ్ స్థానమైన కోలత్తూరు నుంచే మరోసారి పోటీ

ఆయన కుమారుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెన్నైలోని చేపాక్-ట్రిప్లికేన్ నుంచి తిరిగి బరిలోకి

## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది



- ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోంది
- అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోంది
- ఈ యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది
- ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడింది

ఢిల్లీ: పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచంలోని ప్రతి దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మిగతా.. 2లో

## అమరావతికి చట్టబద్ధత.. ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో బిల్లు..

జగన్ ‘సినిమా‘ వ్యాఖ్యలపై లోకేశ్ ఘాటు విమర్శలు

“గత ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు చూపించిన బ్లాక్‌బస్టర్ సినిమా (11 సీట్లు) ఇంకా సరిపోలేదేమో.. ఆయన ఇప్పుడు చూపిస్తానంటున్న సినిమా 11 రోజులు కూడా ఆడదు“

కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీకి రాజధానిపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ వైఖరితోనే అర్థమవుతోంది

వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో, ఆయన జ్ఞానం ఎంతో అందరికీ తెలుసు



అమరావతి: అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైతే, వైసీపీ సభ్యులు హాజరుకాకపోవడాన్ని మంత్రి నారా లోకేశ్ తప్పుబట్టారు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీకి రాజధానిపై మిగతా.. 2లో

## తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం

శ్రీవారి హుండీ ద్వారా ఒక్కరోజే రూ. 3.45 కోట్ల ఆదాయం



టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 12 నుంచి 15 గంటల సమయం పడుతోంది

శుక్రవారం (మార్చి 27) మొత్తం 67,526 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు

## హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారు

అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారు



సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తాం

మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతాం

హరీశ్ రావు సోదరుడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు మిగతా.. 2లో

## ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోంది

## హరీశ్ రావు సంచలన ఆరోపణలు

సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది

మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారు

మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు



హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన ‘రాఘవ కన్‌స్ట్రక్షన్స్‘ శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మిగతా.. 2లో

## ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెట్టేశాం.. సుప్రీం లీడర్ కూడా లేరు: ట్రంప్




ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చు

ప్రస్తుతం ఆ దేశంలో పనిచేసే నాయకత్వమే లేకుండా పోయింది

## మూసీ నది తీరంలో ఓంకారేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

### ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన దైవకార్యంగా భావిస్తున్నా

- ★ మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌లో ముందడుగు ఇది. నదులు కాలుష్యం అవుతున్నాయి
- ★ 80 ఏళ్ల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం
- ★ మూసీ దుస్థితి ప్రకృతి తప్పిదం కాదు. మానవ తప్పిదం. మూసీ ప్రక్షాళన అత్యవసరం
- ★ ఆధునిక గోశాల నిర్మాణానికి కూడా సీఎం రేవంత్ శంకుస్థాపన
- ★ కొద్ది మంది రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుపడుతున్నారు
- ★ ఎవరైనా దీనికి పెడార్థాలు తీసినా, రాజకీయం చేసినా ప్రభుత్వం శివతాండవం చేస్తుంది



రంగారెడ్డి: మూసీ నది పునర్జీవన ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. మంచిరేవుల వద్ద భారీ ఎత్తున ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఆధునిక గోశాల నిర్మాణానికి కూడా సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఇప్పటికే డిజైన్లను ఖరారు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా.. 2లో



## హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనంపై సభలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

### ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం: హరీశ్ రావు

- ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది
- మెట్రో విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వాధీన ప్రక్రియ
- ప్రజాప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది


## మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ మధ్యలో ఎలాన్ మస్క్ జాయిన్ అయ్యారా?

### భారత్ ఏమన్నదంటే?

మార్చి 24న మోదీ, ట్రంప్ మాత్రమే ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు స్పష్టం

ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన అనంతరం మోదీ, ట్రంప్ మధ్య ఈ సంభాషణే మొదటిది

అయితే ఈ చర్చలోకి మూడో వ్యక్తి రాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్ చేసిన విషయం తెలిసిందే. ట్రంప్, మోదీ మాట్లాడుకుంటుండగా, మిగతా.. 2లో

## తమిళనాడు ఎన్నికలు: డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల.. పన్నీర్‌సెల్వంకు టికెట్

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో, అధికార ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే) తమ అభ్యర్థుల పూర్తి జాబితాను ప్రకటించి ఎన్నికల సమరానికి సర్వసన్నద్ధమైంది. రాష్ట్రంలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. శుక్రవారం విడుదల చేసిన ఈ జాబితా ప్రకారం, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సిట్టింగ్ స్థానమైన కోలత్తూరు నుంచే మరోసారి పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెన్నైలోని చేపాక్-ట్రిప్లికేన్ నుంచి తిరిగి బరిలోకి దిగుతున్నారు. ఈ ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామంగా, ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు గురై డీఎంకే కూటమితో చేతులు కలిపిన సీనియర్ నేత ఓ. పన్నీర్‌సెల్వం తేని జిల్లాలోని బోడినాయకనూర్ నుంచి పోటీ చేయనున్నారు. గతంలో ఆయన ఈ నియోజకవర్గం నుంచి పలుమార్లు గెలుపొందారు. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను డీఎంకే 164 చోట్ల పోటీ చేస్తుండగా, మిగిలిన 70 సీట్లను మిత్రపక్షాలకు కేటాయించింది. పార్టీ సీనియర్లు, మంత్రులైన దురైమురుగన్, కేఎన్ నెహ్రూ, అన్బిల్ మహేశ్, సెంథిల్ బాలాజీ వంటి చాలా మందికి వారి సిట్టింగ్ స్థానాలనే మళ్లీ కేటాయించారు. అయితే, పొత్తులో భాగంగా మంత్రి మనో తంగరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మనాభపురం సీటును కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు. ఈసారి ఎన్నికలు డీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే-ఎన్డీఏ కూటమి, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే), నామ్ తమిళర్ కట్చి (ఎన్టీకే) మధ్య చతుర్ముఖ పోటీకి వేదిక కానున్నాయి. తాజా జాబితా విడుదలతో డీఎంకే ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు సిద్ధమైంది.

## తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం

తిరుపతి: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ ఓ మోస్తరుగా కొనసాగుతోంది. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 12 నుంచి 15 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వర్గాలు తెలిపాయి. శుక్రవారం (మార్చి 27) మొత్తం 67,526 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 25,780 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి హుండీ ద్వారా ఒక్కరోజే రూ. 3.45 కోట్ల ఆదాయం లభించింది. ప్రస్తుతం స్వామివారి దర్శనం కోసం 30 కంపార్ట్‌మెంట్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. గురువారంతో పోలిస్తే శుక్రవారం భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గురువారం (మార్చి 26) 65,600 మంది భక్తులు దర్శనం చేసుకోగా, సర్వదర్శనానికి 12 గంటల సమయం పట్టింది. గురువారం హుండీ ఆదాయం రూ. 4.18 కోట్లుగా నమోదైంది. వారాంతం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెట్టేశాం.. సుప్రీం లీడర్ కూడా లేరు: ట్రంప్

ఢిల్లీ: ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశంలో పనిచేసే నాయకత్వమే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. అమెరికా సైనిక దాడుల ప్రభావంతో ఇరాన్ ఉన్నత స్థాయి కమాండ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయిందని, ఇది ఆ దేశ నాయకత్వంపై తీవ్ర అనిశ్చితిని సృష్టించిందని ట్రంప్ అన్నారు. మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్‌లో ప్రసంగించిన ట్రంప్, ఇరాన్‌పై యుద్ధం, అమెరికా సైనిక చర్యల ప్రభావం గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తిని పూర్తిగా నాశనం చేశామని ఆయన వ్యాఖ్యానించారు. "వారి నాయకులంతా చనిపోయారు... వారి సుప్రీం లీడర్ ఇక సుప్రీం కాదు. ఆయన చనిపోయారు" అని ట్రంప్ తెలిపారు. అమెరికా ఆపరేషన్లతో ఇరాన్ సైనిక సామర్థ్యాలను ఊహించిన దానికంటే ఎక్కువగా నిర్వీర్యం చేశామని ట్రంప్ అన్నారు. ఇరాన్ సైనిక శక్తిపై ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్ నౌకాదళం ఇప్పుడు లేదు. అదంతా గల్ఫ్ సముద్రంలో మునిగిపోయింది. వారి వైమానిక దళం పూర్తిగా, సంపూర్ణంగా మరణించింది. వారి విమాన విధ్వంసక, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమైపోయాయి" అని వివరించారు. అంతేగాక ఇరాన్ ఆయుధ సంపత్తిని కూడా లక్ష్యంగా చేసుకున్నామని ట్రంప్ తెలిపారు. "ఎవరూ ఊహించని స్థాయిలో ఇరాన్ ఆయుధ నిల్వలను మేము ధ్వంసం చేస్తున్నాం. వారి క్షిపణులు, డ్రోన్ ఫ్యాక్టరీలను నాశనం చేస్తున్నాం. వారి రక్షణ పారిశ్రామిక స్థావరాన్ని ఏమీ లేకుండా చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలతో ఇరాన్ ప్రస్తుత పరిస్థితిపై అంతర్జాతీయంగా తీవ్ర చర్చ మొదలైంది.

## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

ఢిల్లీ: పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచంలోని ప్రతి దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందని అన్నారు. ఈ యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడిందని అన్నారు. ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి మన దేశాన్ని రక్షించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు, ప్రజలపై ఈ యుద్ధం భారం పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంతటి సంక్షోభ సమయంలో మన దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రశాంతతను పాటించాలని ప్రధాని మోదీ కోరారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయని అన్నారు. నోయిడాలోని జేవార్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టు మొదటి దశను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. రూ. 11,200 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. ఆధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సహాయంతో 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయం రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.

## హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధమని తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తో పాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. వద్దిరాజు రవిచంద్ర వంటి వారిని బీఆర్ఎస్ నాయకులు బెదిరించి తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు.

## మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ మధ్యలో ఎలాన్ మస్క్ జాయిన్ అయ్యారా?

మొదటి పేజి తరువాయి



మధ్యలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా జాయిన్ అయినట్లు మీడియా, సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ మాట్లాడుతుండగా, మస్క్ కూడా జాయిన్ అయ్యారని జరుగుతోన్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ వార్తలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ విషయం తమ దృష్టికివచ్చిందని తెలిపింది. మార్చి 24న మోదీ, ట్రంప్ మాత్రమే ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన అనంతరం మోదీ, ట్రంప్ మధ్య ఈ సంభాషణే మొదటిది. అయితే ఈ చర్చలోకి మూడో వ్యక్తి రాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై మోదీ, ట్రంప్ చర్చించాలని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచాల్సిన అవశ్యకతపై వారు మాట్లాడుకున్నారని వెల్లడించారు. సున్నితమైన జాతీయ భద్రతా సమస్యలపై ఇద్దరు దేశాధినేతలు చర్చించుకుంటుండగా, మస్క్ ఆ కాల్‌లో జాయిన్ అయినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక తన కథనంలో పేర్కొంది. ఇద్దరు దేశాధినేతల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో ఒక పౌరుడు పాల్గొనడం అసాధారణమని ఆ కథనంలో పేర్కొంది. దీనితో భారత ప్రభుత్వం స్పందించింది.

## మూసీ నది తీరంలో ఓంకారేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

మొదటి పేజి తరువాయి

శంకుస్థాపన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌లో ముందడుగు ఇది. నదులు కాలుష్యం అవుతున్నాయి. నదులను ప్రక్షాళన చేయాలని చాలా మంది సీఎంలు ఆలోచించారు. ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన దైవకార్యంగా భావిస్తున్నా. 80 ఏళ్ల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం. మూసీ దుస్థితి ప్రకృతి తప్పిదం కాదు. మానవ తప్పిదం. మూసీ ప్రక్షాళన అత్యవసరం. హైదరాబాద్ నుంచి కాలుష్యం మూసీ నదిలో కలుస్తుంది. ఈ ప్రాంతాల్లో పంటను కొనే పరిస్థితి లేదు. ఇక్కడున్న ప్రజాప్రతినిధులందరూ మూసీ ప్రక్షాళన చేయాలని కోరుతున్నారు. కొద్ది మంది రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుపడుతున్నారు. ఎవరైనా దీనికి పెడార్థాలు తీసినా, రాజకీయం చేసినా ప్రభుత్వం శివతాండవం చేస్తుంది. బీఆర్ఎస్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ కామెంట్స్ చేశారు. ఇదే ప్రాంతంలో ఉండే అక్క అనేక రకాలుగా రాజకీయ లబ్ది పొందారు. అక్క కొడుకే ఎన్జీటీలో కేసు వేశాడు. మూసీ పునరుద్ధీకరణ ఆపాలని కేసు పెట్టాడు. కేసు వేయడానికి వారికి మనసు ఎలా వచ్చింది?. ప్రజాప్రతినిధిగా వారికి అర్హత ఉందా?. ఎవరు అడ్డం వచ్చినా మూసీ నదిని పునరుద్ధరిస్తాం. ఈ అవకాశం చరిత్రలో ఎవరికో ఒకరికి వస్తుంది. దైవ నిర్ణయంతో ఈ గొప్ప కార్యక్రమం చేస్తున్నాం. ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు అవ్వకుండా కార్యక్రమాలు చేస్తున్నాం. విమర్శలు, అడ్డంకులు వచ్చినా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి ఉంటుంది. సముద్రం ఉన్న ప్రాంతంలోనే వ్యాపారాలు ఎక్కువగా ఉంటాయి. సముద్రపు ఒడ్డు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ. మానవ తప్పిదం వల్లే మూసీకి ఇలాంటి పరిస్థితి. దీంతో హైదరాబాద్ నగరమే కనుమరుగయ్యే పరిస్థితులు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీలో వస్తున్న పొల్యూషన్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీని చూసి అయినా మనం నేర్చుకోవాలి' అని అన్నారు. ఇక, ఇక్కడ.. చారిత్రక వీరభద్రస్వామి ఆలయం సమీపంలో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం జరగనుంది. సుమారు రూ.700 కోట్లతో 8 ఎకరాల్లో ఈ నిర్మాణం జరగనుండగా 100 అడుగుల గాలి గోపురం నిర్మాణం చేస్తారు. గాలి గోపురం నుంచి లోపలికి ప్రవేశించాక వేర్వేరు మండపాలు ఉంటాయి. మూసీ నది మధ్యలో 100 అడుగుల శివుని విగ్రహం ఏర్పాటు చేస్తారు. 207 అడుగుల పొడవైన ప్రధాన మండపం, గర్భాలయ గోపురాన్ని 14 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పు, 64 అడుగుల ఎత్తుతో నిర్మించనున్నారు. ఈ దేవాలయానికి ఓఆర్ఆర్ నుంచి విశాలమైన రోడ్డు మార్గాలను నిర్మిస్తారు. ఆలయం వద్ద 199 కోట్లతో వెయ్యి నుంచి 2 వేల వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా మూడంతస్తుల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు.

## రాజధానిగా అమరావతికి మరింత చట్టబద్ధత...

మొదటి పేజి తరువాయి

రాజధాని 'అమరావతి'కి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు తీర్మానం ప్రవేశపెట్టారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం 'అమరావతి'ని రాజధానిగా గుర్తిస్తూ స్పష్టమైన, స్థిరమైన నిర్ణయంతో ముందుకు సాగటం అత్యవసరమని అభిప్రాయం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు. రాజధానికి అవసరమైన అన్ని రక్షణాత్మక చర్యలు తీసుకోవాలని భావిస్తూ సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 5(2)కు తగిన సవరణలు చేయటం ద్వారా రాజధానిపై స్పష్టతను, స్థిరత్వాన్ని కల్పించవచ్చని గుర్తించేలా తీర్మానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారు.

జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఉంది

శాసనమండలిలో అమరావతి చట్టబద్ధ తీర్మానం పెట్టాలంటున్న వైసీపీ ముందు శాసనసభకు రావాలి అని మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఇంత ముఖ్యమైన కార్యక్రమం జరుగుతుంటే జగన్ బెంగుళూరు వెళ్లిపోవడం ఏమిటి అని ప్రశ్నించారు.'జగన్‌కు ఆత్మతో మాట్లాడే అలవాటు ఉంది. రాత్రి ఆత్మ ఏం చెప్తే ఉదయాన్నే అది మాట్లాడుతాడు. బహుశా జూమ్ లో వస్తాడేమో ' అంటూ మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు.వైఎస్ జగన్ పరామర్శలు పేరుతో వివాదాలు సృష్టిస్తున్నాడు అని మండిపడ్డారు. 'శనివారం ఉదయం 11 గంటలకు సమావేశాలు పెట్టాం. ఆ 11 మంది ఎమ్మెల్యేలు సమావేశానికి వస్తే బాగుండేది. జగన్ పదేపదే సినిమా చూపిస్తా అంటున్నాడు. ఆల్రెడీ మొన్న ఎన్నికల్లో జగన్‌కి సినిమా చూపిస్తేనే 11 సీట్లుకి పడిపోయారు' అని మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు.

అసెంబ్లీ గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేదు

2024 ఎన్నికల్లో ప్రజలు తుగ్లక్ పాలనకి చమర గీతం పాడారు అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మళ్లీ అదే పాలన ప్రజలు వద్దనుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. అసెంబ్లీ గురించి మాట్లాడడానికి సజ్జలకి ఏ అర్హత ఉంది అని ప్రశ్నించారు. ఆయనేమన్నా ఎమ్మెల్యేగా గెలిచాడా? అని ప్రశ్నించారు. మాట్లాడితే ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడాలి. రాజధానిపై వైసీపీ స్టాండ్ ఏంటి అనేది ఇప్పటికీ చెప్పలేకపోతున్నారు అని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు.

అమరావతి చట్టబద్ధతకు అన్ని పార్టీల మద్దతు

'పార్లమెంటులో అన్ని పార్టీలు అమరావతికి మద్దతిస్తాయి. ఇక్కడ వ్యతిరేకించేవాళ్లు అక్కడ మద్దతు ఇచ్చిన ఆశ్చర్యపోనవసరం లేదు'అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'గతంలో ముఖ్యమంత్రి పర్యటనలకు వెళ్తే.. పరదాలు కట్టడం , చెట్లు నరికేయడం చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడా లేదు. ప్రజలందరూ హ్యాపీగా ఉన్నారు. సీఎం ప్రోటోకాల్ మినహా అదనపు సిబ్బందిని వినియోగించడం లేదు'అని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు. 'గతంలో సీఎం కి బయటికి వెళ్తే.. వందల మందిని పోలీసులను పహారా పెట్టుకునే వాడు. గతంలో విజయ్ సాయి రెడ్డి వైజాగ్ వెళ్తే.. జామర్లు పెట్టుకుని గ్రీన్ ఛానల్ ఇచ్చారు. అమరావతికి చట్టబద్ధత ఒక్క రాజధాని రైతులకే కాదు.. రాష్ట్ర ప్రజలందరికీ గుడ్ న్యూస్'అని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది నాదెండ్ల మనోహర్

అమరావతి: అమరావతి రాజధాని కోసం పోరాడుతున్న రైతులను పరామర్శించేందుకు జనసేన అధినేత, పవన్ వస్తుంటే గత ప్రభుత్వం ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్న తీరును నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారని... అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయమని నాదెండ్ల పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టాయని ఆయన విమర్శించారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి రైతులు దాదాపు 1631 రోజులు నిరంతరాయంగా పోరాటం చేశారని నాదెండ్ల కొనియాడారు. రాజ్యాంగ ప్రక్రియను విస్మరించి గత ప్రభుత్వం తీసుకున్న తుగ్లక్ నిర్ణయాలపై మహిళలు చంటి బిడ్డలను ఎత్తుకుని రోడ్లపైకి వచ్చి చేసిన పోరాటం మరువలేనిదని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. రాజధాని అమరావతిపై చట్టబద్ధత తీర్మానం ఆ రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని అన్నారు.

## హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనంపై సభలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మెట్రో విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వాధీన ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించినట్లు సభకు తెలిపారు. ప్రజారవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, ఈ నగరానికి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కావలసిన ప్రణాళికలను రచించామని అన్నారు. అనంతరం అసెంబ్లీలో మెట్రో స్వాధీనంపై తీర్మానం ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం: హరీశ్ రావు

మెట్రో స్వాధీనంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఇది ఏకగ్రీవ తీర్మానం కాదని, ఏకపక్ష తీర్మానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యుల అభిప్రాయం తీసుకోకుండా ఏకగ్రీవంగా బిల్లును ఎలా ఆమోదింపజేస్తారని ప్రశ్నించారు. ప్రకటన చేసే హక్కు ఉంది కానీ, చర్చ లేకుండా సభ్యులంతా ఆమోదించినట్లు ధన్యవాదాలు చెప్పడం సరికాదని అన్నారు.

## ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోంది

భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ సాక్షిగా ధ్వజమెత్తారు. సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. "అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు. తన ట్వీట్లపై మంత్రి పొంగులేటి 'మొరిగే కుక్కలు' అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. "నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

# అమరావతికి చట్టబద్ధత.. ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో బిల్లు..

మొదటి పేజి తరువాయి

రాజధానిపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ వైఖరితోనే అర్థమవుతోందని విమర్శించారు. వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో, ఆయన జ్ఞానం ఎంతో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. పాదయాత్ర ద్వారా చంద్రబాబు గారికి 'సినిమా చూపిస్తా' అని వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను లోకేశ్ చమత్కరించారు. "గత ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు చూపించిన బ్లాక్‌బస్టర్ సినిమా (11 సీట్లు) ఇంకా సరిపోలేదేమో.. ఆయన ఇప్పుడు చూపిస్తానంటున్న సినిమా 11 రోజులు కూడా ఆడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి 'తుగ్లక్' చర్యలను చూసేందుకు సిద్ధంగా లేరని, అమరావతి తీర్మానాన్ని రాష్ట్రమంతా హర్షిస్తోందని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం ఈ రాత్రికి నేరుగా ఢిల్లీకి వెళుతుందని లోకేశ్ తెలిపారు. ఏప్రిల్ 1న కేంద్ర కేబినెట్ భేటీలో ఈ బిల్లుకు ఆమోదం లభించే అవకాశం ఉందని... ఏప్రిల్ 2న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్న వైసీపీ నేతలు, ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు అక్కడైనా తమ వైఖరిని స్పష్టం చేస్తారా? లేక అక్కడ కూడా ముఖం చాటేస్తారా? అని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనుకునే వారికి పార్లమెంట్ వేదికగా సమాధానం లభిస్తుందని ఆయన అన్నారు.

## అమరావతి చట్టబద్ధతను స్వాగతిస్తూనే... ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిన షర్మిల

అమరావతి: అమరావతిని చట్టబద్ధ రాజధానిగా గుర్తించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రాష్ట్ర వైసీపీ చీఫ్ షర్మిల స్వాగతించారు. ఇదే సమయంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఆమె ప్రశ్నలు కురిపించారు. "కేవలం గెజిట్ నోటిఫికేషన్‌లో పేరు ఉంటే సరిపోతుందా? రాజధాని నిర్మాణానికి కావాల్సిన లక్ష కోట్ల నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?" అని ఆమె నిలదీశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని షర్మిల స్పష్టం చేశారు. సెక్షన్ 94(3ఎ) ప్రకారం కేంద్రం ఎంత ఖర్చయినా భరించాల్సి ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందా..? అని ప్రశ్నించారు. రాజధాని కోసం కేంద్రం ఇస్తున్న అప్పులను 'ముష్టి'గా అభివర్ణించారు. హక్కుగా రావాల్సిన నిధుల కోసం అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయడం లేదని ఆమె నిలదీశారు. ప్రధాని మోదీ గతంలో అమరావతికి 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి' ఇచ్చారు... బీజేపీ ఇస్తున్న అరకొర సాయంతోనే రాజీపడదామా? అని ఆమె ఘాటుగా విమర్శించారు. నిధులు అడగకుండా కేవలం చట్టబద్ధత పేరుతో కాలక్షేపం చేస్తూ రాజధాని నిర్మాణ భారాన్ని ఏపీ ప్రజల నెత్తిపై వేయడం సరైంది కాదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ భవిష్యత్తులో జగన్ వంటి వారు వచ్చినా రాజధాని మారకుండా ఉండేందుకు ఉపయోగపడవచ్చు కానీ, నిధులు లేకుండా అమరావతి కల సాకారం కాదని షర్మిల స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తాను సంధిస్తున్న ఈ ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని... అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం"

అమరావతి: రాష్ట్ర విభజన జరిగిన కొత్తలో చంద్రబాబును కలిసినప్పుడు, "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం" అని ఆయన అన్న మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. అనుభవజ్ఞుడైన నేత చేతిలో రాష్ట్రం ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశంతోనే, 2014లో ఎటువంటి షరతులు లేకుండా తాను మద్దతు ఇచ్చానని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ఒక బలమైన ఆశావాదిలా పనిచేశారని కొనియాడారు. సాధారణంగా భూసేకరణ అంటే ఎన్నో గొడవలు, అడ్డంకులు ఉంటాయని, కానీ అమరావతి కోసం రైతులు ఎటువంటి గొడవలు లేకుండా స్వచ్ఛందంగా భూములివ్వడం ఒక గొప్ప విషయమని పవన్ పేర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన వారందరికీ న్యాయం చేసేలా అప్పట్లోనే అడుగులు పడ్డాయని ఆయన వివరించారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై అభాండాలు వేశారని, రాజధాని మహిళా రైతులను రోడ్లపై దారుణంగా కొట్టారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఇల్లు వదిలి బయటకు రాని ఆడవాళ్లు సైతం రాజధాని కోసం రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన దుస్థితి కల్పించారని మండిపడ్డారు. గత పాలనలో చట్టసభల్లో దాడులు జరిగాయని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకే రక్షణ లేని 'యుద్ధ వాతావరణం' ఉండేదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రాన్ని విభజించినప్పుడు కాంగ్రెస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, దాని వల్లే ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పవన్ విమర్శించారు. "తెలంగాణ, ఆంధ్ర వేర్వేరు అనే భావన మాకు ఎప్పుడూ లేదు.. మా దృష్టిలో తెలుగు నేల ఒక్కటే" అని ఆయన ప్రకటించారు. అమరావతికి కల్పిస్తున్న ఈ చట్టబద్ధత భవిష్యత్తు తరాలకు ఒక భరోసా అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నోయిడా వెళితే ప్రధాని పదవి పోతుందని నాతో చెప్పారు: నరేంద్ర మోదీ

ఢిల్లీ: సమాజ్‌వాది పార్టీ నేతలు మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికి వదిలేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో నోయిడాకు రావడమే మానేశారని ఆరోపించారు. సమాజ్‌వాది పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను ఇక్కడకు రావాలని అనుకున్నానని, ఈ నిర్ణయంతో నాటి ముఖ్యమంత్రి ఆందోళనకు గురయ్యారని అన్నారు. "మోదీ గారూ, నోయిడాకు వెళ్లవద్దు, మీరు ఈ మధ్యనే ప్రధాని అయ్యారు" అని ఆయన తనను హెచ్చరించారని చెప్పారు. నోయిడాకు ఆయన రాకపోగా, తనను కూడా రావొద్దని సూచించారని తెలిపారు. తాను మాత్రం కచ్చితంగా వెళతానని ఆ ముఖ్యమంత్రికి స్పష్టంగా చెప్పానని తెలిపారు. నోయిడా ప్రజల ఆశీర్వాదం కోసం వెళతానని, అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుందని భావిస్తున్నానని ఆయనతో చెప్పినట్లు వెల్లడించారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు ఈ నగరాన్ని వదిలేశారని, కానీ ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నగరం ఈరోజు దేశానికి గర్వకారణంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం చాలాకాలంగా ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పై వ్యాఖ్యలు చేశారు. 1988 నుంచి ఈ నగరంలో పర్యటించిన పలువురు ముఖ్యమంత్రులు ఆ తర్వాత వివిధ కారణాలతో పదవులకు దూరమయ్యారు. దీనితో నోయిడాకు వెళ్లడానికి రాజకీయ ప్రముఖులు ఆసక్తి కనబరచరు. అయితే యోగి ఆదిత్యనాథ్ తాను ముఖ్యమంత్రి అయ్యాక పలుమార్లు నోయిడాలో పర్యటించారు.

## నేపాల్ నూతన ప్రధాని బాలెన్ షా ప్రకంపనలు... మాజీ ప్రధాని ఓలీ అరెస్ట్

నేపాల్: నేపాల్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నూతన ప్రధాని బాలెన్ షా వచ్చీరావడంతోనే విపక్ష నేతలను టార్గెట్ చేశారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష నేత కేపీ శర్మ ఓలీని పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. గతేడాది సెప్టెంబరులో జరిగిన 'జెన్-జీ' యువత ఉద్యమాన్ని అణచివేసిన ఘటనకు సంబంధించిన నరహత్య కేసులో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్‌తో రాజధాని ఖాట్మండూ వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఓలీతో పాటు మాజీ హోంమంత్రి రమేశ్ లేఖక్‌ను కూడా భక్తపూర్ జిల్లాలోని వారి నివాసాల నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం ఓలీ అస్వస్థతకు గురికావడంతో, ఆయనను ఖాట్మండూలోని ఓ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓలీ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్) కార్యకర్తలు ఖాట్మండూలో ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల టైర్లు కాల్చి, విచారణ కమిషన్ నివేదిక ప్రతులను దహనం చేశారు. నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణలు జరిగాయి. శుక్రవారం కొలువుదీరిన ప్రధాని బాలేంద్ర షా నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తన తొలి కేబినెట్ సమావేశంలోనే విచారణ కమిషన్ నివేదికను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ అరెస్టులు కక్షపూరితమైనవని, చట్టవిరుద్ధమని యూఎంఎల్ పార్టీ ఖండించింది. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ఉన్నతస్థాయి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా, ఓలీ అరెస్ట్‌ను నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ 'అవివేక నిర్ణయం'గా అభివర్ణించారు. ఈ చర్య దీర్ఘకాలిక పరిణామాలకు దారితీయవచ్చని, దేశంలో అస్థిరత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన అధ్యయనం, న్యాయ ప్రక్రియ లేకుండా నివేదికను అమలు చేయడం ప్రజాస్వామ్య విలువలకే విఘాతమని ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 2 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఇద్దరు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ లోని వెస్ట్ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపార వేత్త కి వాట్సాప్ లో పరిచయమైన వ్యక్తులు ఆన్లైన్ లో ఎఫ్ ఎక్స్ పిఆర్ ఓ కంపెనీలో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 2 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను 7 లక్షలు రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్స్ అయిన ఎండి. సాదిక్ (35సం), శ్యామ్ బాబు (21సం) లను , తణుకు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్, ఇన్స్పెక్టర్ కొండపర్తి నరేశ్ , ఎస్సై రశీజిత్ కుమార్ , కానిస్టేబుల్స్ వెంకట కృష్ణరావు ,కిషన్ రావు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## రైతేనే రాజుని చేస్తాం : కర్నూలు ఎం పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు, నేటి శుభోదయ ::: రైతేనే రాజుని చేస్తాం అని కర్నూలు ఎం పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో శ్రీ కోదండ రామ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీలను ఎంపీ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించి, వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా పెట్టుబడి సాయం, మద్దతు ధరతో పంట కొనుగోలు, సబ్సిడీపై యంత్రాల పంపిణీ, రద్దు చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వంటి చర్యలతో రైతుల ప్రయోజనాలను కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్**

జంగారెడ్డిగూడెం, నేటి శుభోదయ ::: వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి వర్జీనియా పొగాకు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, అయితే ప్రారంభ ధర కిలోకు రూ. 265 నిర్ణయించడం వలన గత ఏడాది కంటే రూ.30 తక్కువకు కొనుగోలు ప్రారంభించడం అన్యాయమని విమర్శించారు. ఈ సంవత్సరం రైతులు నాణ్యమైన పొగాకు పండించారని తగిన ధర లేకపోతే నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడి ఖర్చులు కూడా పెరిగాయని చెప్పారు. కిలో పొగాకు సరాసరి ధర రూ.360 వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతుకు పొగ పెట్టే ఆలోచనలు కంపెనీలు విరమించుకోవాలన్నారు.పొగాకు బోర్డు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేలా చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి బొడ్డు రాంబాబు,మండల ఉపాధ్యక్షులు బోడిక రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మేయర్ పునుకొల్లు నీరజ దంపతులు

తిరుమల, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మం పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దంపతులు శ్రీవారి ఆలయంలో విశేష దర్శనం పొందారు. అనంతరం దేవస్థానం పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తమ ఆయురారోగ్యాలు, కుటుంబ శ్రేయస్సు, ఖమ్మం నగర ప్రజల సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమారులు పృధ్వి, మౌని చౌదరి, కొడల్లు దేవికరాణి, డాక్టర్ అనూహ్య, మనవడు వీరన్, మనమరాళ్లు రాగరత్న, పరిణ్యా సాయి తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు.పెళ్లి రోజు సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.



## నేడు జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి

**– శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం**




అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురంలో 29 న ఉదయం తొమ్మిది గంటల నుంచి మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమవుతుంది అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. ఆదివారం సత్య సాయి అనంతపురం జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యం సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 29 వ తారీకున ఆదివారం అనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో కంటి శిబిరం జరుగుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు.అనంతపురం ప్రెస్ క్లబ్ లో జరగాల్సిన ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మార్చడమైనది జర్నలిస్టులందరూ గమనించగలరు. వర్కింగ్ జర్నలిస్టులందరూ నేరుగా విద్యుత్ నగర్ 80 అడుగుల రోడ్డులో గల మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ లో ఉదయం 9 గంటల నుంచి ఉచిత కంటి శిబిరం జరుగుతుంది. నేరుగా హాస్పిటల్ కి వచ్చి చెక్ చేసుకోగలరు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను. వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. జిల్లాలోనివర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చా రామలింగా రెడ్డి తెలిపారు.

# అమరావతే శాశ్వత రాజధాని

**– రాష్ట్ర ప్రగతికి ఇది చారిత్రక ఘట్టం**

**అసెంబ్లీ సమావేశాల్లో సగటు తెలుగువాడిగా తన ఆవేదన పంచుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ ఆరవ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా అసెంబ్లీలో రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే విఘ్నాలను శాశ్వతంగా తొలగించే చారిత్రాత్మక యజ్ఞం జరగబోతోందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. సభలో సభాపతి స్థానంలో ఉన్నవారు సాధారణంగా తమ వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేయరని, కానీ ఈనాటి సమావేశం ప్రాముఖ్యత దృష్ట్యా ఒక సగటు తెలుగువాడిగా తన ఆవేదనను, అభిప్రాయాలను పంచుకుంటున్నానని ఆయన తెలిపారు. ఐదున్నర కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షలకు ఈ పవిత్రమైన సభ ఒక ప్రతిరూపమని ఆయన వర్ణించారు. 2014లో నడి సముద్రంలో చుక్కాని లేని నావలా కొట్టు మిట్టాడుతున్న నూతన రాష్ట్రాన్ని తీరం చేర్చే చారిత్రక బాధ్యతను దార్శనికుడైన చంద్రబాబు నాయుడు కి ప్రజలు అప్పగించారని ఆయన గుర్తుచేశారు. భౌగోళికంగా రాష్ట్రానికి కేంద్ర బిందువైన అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని చంద్రబాబు నాయుడు నిర్ణయించగా, రైతన్నలు తమ సారవంతమైన భూములను త్యాగం చేశారని, అప్పట్లో వాయువేగంతో, మనోవేగంతో రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సభకు వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారినప్పటికీ పరిపాలన అనేది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, గత ప్రభుత్వాలు చేపట్టిన మంచి పనులను కొనసాగించాల్సి ఉంటుందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అయితే 2019లో ప్రగతి రథానికి అడ్డంకులు ఎదురయ్యాయని, ఆనాటి పాలకులు తమ చేతికి కొబ్బరికాయ దొరికినట్టు ప్రవర్తించి రాష్ట్ర విధ్వంసానికి కంకణం కట్టుకున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. వారి ప్రగతి నిరోధక పోకడల వల్ల రాష్ట్రం కనీసం 50 ఏళ్లు వెనకబడిందని, రాజధాని కోసం భూమిలిచ్చిన రైతులు వీధిన పడి అవమానాల పాలయ్యారని, ప్రభుత్వ హింసకు బలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అమరావతిని శాశ్వత రాజధానిగా శిలాక్షరాల్లో లిఖించవలసిన అవసరం వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషితో రాష్ట్ర విభజన చట్టంలో సవరణలు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని ఆయన సభకు తెలియజేశారు. ఈ చారిత్రక తీర్మానానికి కనీసం ప్రతిపక్షానికి చెందిన 11 మంది సభ్యులైనా హాజరై తమ తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకుంటారని ఆశించానని, కానీ వారికి ఆ ధైర్యం, నిజాయితీ లేవని ఆయన అన్నారు. సభలోని సభ్యులంతా ఈ సమావేశం ప్రాముఖ్యతను గుర్తించి నిర్మాణాత్మక చర్చలో పాల్గొనాలని, రాష్ట్రం సిరిసంపదలతో విలసిల్లేలా సుస్థిర మార్గాన్ని ఖరారు చేస్తున్న ఈనాటి సమావేశాన్ని తెలుగుజాతి చిరకాలం గుర్తుంచుకుంటుందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు.

## ప్రజల కష్టాలను గుర్తిస్తాం... సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**–గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**–రూ.40 లక్షల నిధులతో ఆత్కూరు డ్రైన్....**

**పూడిక తీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**వై. సి. పి దోపిడీకి... ప్రజలు,రైతులు ఎంతో నష్టపోయారు**

**–మేజర్ డ్రైన్లు, కాలువల అభివృద్ధికి చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తున్నాయి.**




నందివాడ మార్చి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజల విశ్వాసానికి కూటమిపాలన నిదర్శనం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి, వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న అన్నారు. నందివాడ మండలంలోని అత్కూరు యూటీ మీడియం డ్రైన్ లో పూడిక తీత పనులు ప్రారంభమయ్యాయి. రూ.40 లక్షల నిధులతో చేపట్టిన పనులను పెద లింగాల గ్రామం వద్ద గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. డ్రైన్ లో పూడిక తీయకపోవడం వల్ల వరదలు వచ్చినప్పుడు జరుగుతున్న నష్టాన్ని ప్రజల ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నేడు డ్రైన్ లో పూడికతీత పనుల వల్ల నందివాడ మండలంలోని అత్యధిక గ్రామాల్లో వరద ముంపు తగ్గుతుందన్నారు. తుఫాన్లు వచ్చిన, వరదలు వచ్చిన గ్రామాలు సురక్షితంగా ఉంటాయని, ప్రజలతో పాటు ఆక్వా రైతులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా కూటమి వచ్చేనాటికి కాలువలు, డ్రైన్లు అద్వాన్న స్థితిలో ఉన్నాయన్నారు. వారి ధన దాహానికి రైతులు, ప్రజలు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమిపాలనలో నియోజకవర్గంలోని మేజర్ డ్రైన్లు, పంట కాలవల్లో సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు ఏసుపాదం, కమలయ్య, సాల్మన్ రాజ్, సింగవరపు ప్రభాకర్, మద్దలి ఇస్సాకు, ఉమామహేశ్వరరావు, నరేష్,రాంబాబు, సతీష్, రమణ, గ్రామ నాయకులు తాతినేని మురళి, కలపాల వీరభద్రరావు, ఖద్గ రామారావు, గండికోట నరసింహారావు, దిలీప్, రాంబాబు, కుంటం రాజు, డ్రైనేజ్ ఈ ఈ కిరణ్ బాబు, .డ్రైనేజ్డి. ఈ. నాగేంద్రబాబు,ఏ. ఈ. ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.



**గొపవానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో**

## పాల్గొన్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



పామర్రు, మార్చి 28( అజయ్ నారగాని - నేటి శుభోదయ) కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని గొపవానిపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నందమూరి కుటుంబ సభ్యులు నందమూరి రామకృష్ణ , నందమూరి సుహాసిని ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఇతర ప్రముఖులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 303 సినిమాల్లో కథానాయకుడిగా రాణించిన ఎన్టీఆర్, రాజకీయాల్లో రాణించి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. నక్సలైట్లను సైతం దేశభక్తులుగా అభివర్ణించే సాహసం చేసిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. గతంలో ప్రభుత్వం ఆయన పేరు మీద ఉన్న అవార్డులను నిలిపివేసినప్పుడు వాటిని కొనసాగించేందుకు తాను 10,000 డాలర్ల విరాళం అందించినట్లు యార్లగడ్డ గుర్తు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా త్వరలోనే నంది మరియు ఎన్టీఆర్ అవార్డులను పునరుద్ధరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొపవానిపాలెం గ్రామం గ్రామానికి యార్లగడ్డ కుటుంబానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు.



## ఏపీ సిఆర్డీఏ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.విజయ రామరాజు

అమరావతి, నేటి శుభోదయ ::: ప్రజారాజధాని అమరావతి రాయపూడిలోని ఏపీ సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మార్చి 28, 2026వ తేదీ ఉదయం వి.విజయ రామరాజు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. సిఆర్ డిఏ ప్రధాన కార్యాలయం 5వ ఫ్లోర్‌లో కమిషనర్ ఛాంబర్‌లో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వి.విజయ రామరాజు, సిఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవతేజ, ఆఫీస్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, ఇతర ముఖ్య అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిఆర్డీఏలోని వివిధ విభాగాల ప్రధాన అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు.

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.9,95, 601లు చెక్కును అందించిన ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ



గోకవరం–నేటిసుబోదయ.:గోకవరం మండలంలోని వీరలంక పల్లి గ్రామంలో పురాతన రామాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ రూ 9,95,601/లు చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ కి అందజేశారు.హిందూ ధర్మ పరిరక్షణకు శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. హిందూ ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తానని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా వీరలంక పల్లి రామాలయానికి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు.హిందూ కార్యక్రమాల కొనసాగింపు భాగంగానే నియోజవర్గంలో అనేక దేవాలయాలకు మహర్దశ చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో వీరలంకపల్లి వెలుగు స్కూల్ చైర్మన్ సుంకరరాజు, భావన పోసేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానం పై శాసనసభలో ప్రసంగించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**–ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా, అమరావతి నాలెడ్జి ఎకానమీకి కేంద్రంగా తయారవుతుంది**

**–యార్లగడ్డ వెంకట్రావ్**

**–మాటతప్పను, మడం తిప్పను అని చెప్పిన జగన్ వందల మార్లు మడం తిప్పారు, మాటతప్పారు.**



అమరావతి, మార్చి 28 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2019లో అమరావతి రాజధాని శంకుస్థాపన జరిగిన సమయంలో తాను అమెరికాలో ఉండి మరీ పత్రిక ప్రకటన ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానం, గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా వివరించారు. తాను గతంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడిగా ఉన్నప్పటికీ, కొన్ని పరిస్థితుల ప్రభావంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాల్సి వచ్చిందని, అయితే అక్కడ ఇంతటి దుర్మార్గమైన రాజకీయాలు ఉంటాయని తాను ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను అమెరికా నుంచి పిలిపించి, ఒక నియోజకవర్గం అని చెప్పి చివరకు గన్నవరంలో నాన్-లోకల్ అభ్యర్థిగా పోటీ చేయించారని ఆయన పేర్కొన్నారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ, అప్పట్లో కొడాలి నాని వంటి వారి ఉదాసీనత వల్ల తాను మొట్టమొదటిసారిగా జగన్మోహన్ రెడ్డితో విభేదించాల్సి వచ్చిందని చెప్పారు. అమరావతి కోసం జరిగిన మీటింగ్‌లో తాను ఓడిపోయి ఉన్నా సరే, రాజధాని పక్షాన గళం విప్పానని, క్యారెక్టర్ ఉన్న రాజకీయ నాయకుడిగా తాను నిలబడ్డానని స్పష్టం చేశారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక భావోద్వేగమని పేర్కొంటూ, దానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ధరణికోట, పంచారామాల్లో ఒకటైన అమరలింగేశ్వర స్వామి క్షేత్రం, గౌతమ బుద్ధుడు మరియు వర్ధమాన మహావీరుడు సంచరించిన పవిత్ర ప్రాంతమని కొనియాడారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు, కోట వంశీయుల పాలనలో ఇది వైభవంగా వెలిగిందని, తక్షశిల మరియు నలంద విశ్వవిద్యాలయాలకు దీటుగా ధాన్యకటక విశ్వవిద్యాలయం ఇక్కడ విదేశీ విద్యార్థులకు విద్యను అందించిందని గుర్తు చేశారు. రాబోయే 30-40 ఏళ్లలో అమరావతి మళ్ళీ ఆ స్థాయికి చేరుకుంటుందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా ఛాట్ జీపీటీ వంటి సెర్చ్ ఇంజన్లలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అని వెతికితే ఇంకా మూడు రాజధానులనే చూపిస్తోందని, ఈ అయోమయాన్ని తొలగించడానికైనా అమరావతికి చట్టబద్ధత కల్పించడం అత్యవసరమని ఆయన సభ దృష్టికి తెచ్చారు. చంద్రబాబు నాయుడు మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తెచ్చి హైదరాబాద్ రూపురేఖలు మార్చారని కొనియాడారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బిల్ గేట్స్ లాంటి వారితో చర్చలు జరిపి ఐటీని తీసుకురావడం సామాన్యమైన విషయం కాదని, ఇప్పుడు లోకేష్ చొరవతో గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలన కేవలం విధ్వంసకరంగా సాగిందని దుయ్యబట్టారు. రాజధానుల మార్పు, ప్రతిపక్షాలను అణచివేయడంపైనే ఆయన దృష్టి ఉందని విమర్శించారు. కేడిసిసి బ్యాంకు చైర్మన్‌గా తాను ఆదాయాన్ని పెంచినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా లోన్లు ఇవ్వమని ఐఏఎస్ అధికారులతో ఒత్తిడి చేయించారని, దానికి లొంగనందుకే తనను తొలగించారని ఆరోపించారు. చివరకు తన కోసం 3000 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన స్వంత చెల్లికే న్యాయం చేయని వ్యక్తి, ఈ రాజధానికి ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పి వంద సార్లు మాట మార్చారని, చివరకు అమరావతి విషయంలో ప్రజలే ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు ఇచ్చారని ఎద్దేవా చేశారు. అమరావతి భవిష్యత్తులో వాషింగ్టన్, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో వంటి నగరాల స్థాయిలో అభివృద్ధి చెంది యువతకు ఉపాధి కల్పిస్తుందని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఓరల్ హెల్త్ కార్యక్రమంపై అవగాహన.




గోకవరం-నేటిసుబోదయ. :గోకవరం మండలంలోని జి. కొత్తపల్లి పి. హెచ్. సి లో గోకవరం సి. హెచ్. సి డెంటల్ వైద్యులు డాక్టర్.కె. మధు ఆధ్వర్యంలో ఓరల్ హెల్త్ కార్యక్రమం లో భాగంగా వైద్య సిబ్బంది కి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. మధు, కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యురాలు డాక్టర్. నిఖిత సిబ్బందికి మార్చి 20 నుండి ఏప్రిల్ 20వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయి కనుక స్కూల్స్ నందు, వైద్య శిభిరాలలో అందరికీ దంతముల గురించి ఆరోగ్య అవగాహన, నోటి శుభ్రత గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్. మధు దంతములను ఏవిధము శుభ్రపరచు కోవాలనే అంశం మీద టెక్నిక్స్ తెలిపారు. వివిధ దంత వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఈ కార్యక్రమాలును ప్రజలలోకి తీసుకెళ్ళాలని ఏ హ్యాపీ మౌత్ ఈస్ ఏ హ్యాపీ లైఫ్ అనేనినాదంతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం ఏప్రిల్ నెల 20వ తేదీ వరకు జరుగు తాయని మండలం లో గల స్కూల్స్ లో వివిధ అవేర్ నెస్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమం లో హెచ్. వి. రాజేశ్వరి, ఏం. ఎన్. ఎమ్ లు, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఎం.పీ. హెచ్. ఏ లు శ్రీనివాస్, పవన్, ఆచారి, ఆశాలు పాల్గొన్నారు.

## రంప యర్రంపాలెం గ్రామ మహిళ భజన బృందానికి కంబాల 50 వేలు రూపాయలు విరాళం



గోకవరం- నేటిసుబోదయ. :గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన మహిళ భజన బృందానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50,వేలు రూపాయలు విరాళం అందించారు. రంప యర్రం పాలెం గ్రామానికి మహిళ భజన బృందం సభ్యులుఇటీవలే కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి భజన చేయడానికి కావలసిన సామాగ్రి కొనుగోలు కోసం సహాయం అందించాలని కోరారు. స్పందించిన ఆయన 50వేలు రూపాయలు విరాళం అందించారు.



భజన బృందసభ్యులు ఆ నగదుతో సౌండ్ సిస్టం, మైకులు, డోలాలు, తదితర భజన సామాగ్రిని కొనుగోలు చేశారు. వాటిని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. వారిని భజన బృందం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, గ్రామస్తులు, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## గాన గంధర్వవారసుడు

**"మన"మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు!.... చింతించకు అన్నా!....**

**వేలాది హృదయాల్లో నీవున్నావ్!.... నీమధురమైనగొంతుకోసం ఎదురుచూస్తూ!....**

**వివేకానంద ప్రెస్ క్లబ్!....**






వి.ఆర్.పురం,మార్చి28(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రముఖ సంగీత దర్శకుడు,గాన గంధర్యుడు అలనాటి ఘంటసాల,గళానికి ప్రతీ రూపం,మన మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, ఘంటసాల,గళానికి ఒలికిన అమృత ధారలు,నేడు నీగొంతులో పల్లవించి పరవశింప చేస్తున్నాయి.సప్తస్వరాల సోయగమై,సంగీత ప్రియుల హృదయమై,మధురగాయకుడిగా వెలుగుతున్న ఓస్వరాక్షరంమన ముత్యాల రామారావు.నీవు పాడుతుంటే ఆఘంటసాల మాస్టారే మళ్లీవచ్చారా అనిపిస్తుంది.నీస్వరం ఓఅద్భుతం. నీ గానంలోపాతతరం,పాటల జ్ఞాపకంకొత్తగా చిగురిస్తుంది శృతికలిస్తే సరస్వతి తాండవం,పల్లవిపాడితే మధుర భావం,ప్రతిఅక్షరం నీగొంతులో ఒక ముత్యపు జల్లులా మారుతుంది. కేవలంగాయకుడుగానే కాదు.భక్తి తత్పరుడవై నీవుపాడే భజన గీతాలు,మధురాది మధురమైన పాటలు,శ్రోతల అంతరంగంలో భక్తి పారవశ్యాన్ని నింపుతాయి ఆధ్యాత్మిక భావాల అలలపై ఓలలాడిస్తాయని ఎన్నో ప్రశంశలు పొందావు,నీగళం ఒకదేవాలయం - నీగానం ఒక అర్చనాలయం, ఘంటసాల గాన గాంధర్వస్వరమే నీగొంతులో పల్లవిస్తుందని మండల వాసులు ఎన్నోసందర్భాల్లో గుర్తు చేసుకున్నారు.నీప్రతిపాట ఒకఅమృతధారయి శ్రోతల హృదయాశీతరాలలో ప్రతిధ్వనించగా,నీవు వందేళ్లవర్ధిల్లు,అన్నా! సరళస్వరం,నిచ్చలభావంమీగానంలోఅద్భుతమాయాజాలం నిండునూరేళ్లు ఇలాగే ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,మరెన్నోమధుర గీతాలు,భక్తిపాటలతో మమ్ములను మురిపించాలని ఆదేవదేవుని వేడుకుంటున్నాం.నీకువచ్చిన కష్టాన్ని మేముతీర్చలేం,నీబాధను మోయలేం,ఆభగవంతుడునీకు మీకుటుంబానికి ధైర్యాన్ని,మంచి శక్తిని ఇవ్వాలని,శ్రీరామగిరి నవమి కళ్యాణమహోత్సవంలో నీవులేని లోటు చూశాము.నీగొంతుమళ్లీ ఈప్రజలకువినిపించాలి,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో,మాజీ జడ్పీ.టి.సి, ముత్యాల రామారావు,తెలియని వారుండరు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముత్యాల రామారావుకు అద్భుతమైన గుండెల్లో పెట్టుకునే అభిమానులు ఉన్నారు.నవంబర్14 అయినా ఆగష్టు15 అయినా అక్టోబర్2అయినా,నీగొంతులో వచ్చే ఆవందేమాతరం,గీతం ఓ అద్భుతం!నీకోసం ఒక్కక్షణం ఈఅక్షర సుమాలుసమర్పిస్తూ నీకుఅండగా వివేకానంద ప్రెస్ క్లబ్...

## ఇంద్రకీలాద్రిపై నేటి నుండి చైత్రమాస కల్యాణ బ్రహ్మోత్సవములు ప్రారంభం






విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్న వసంత నవరాత్రి మహోత్సవములు శనివారం శాస్త్రోక్తంగా ముగిశాయి. వసంత నవరాత్రి ముగింపును పురస్కరించుకుని, ఉదయం 9:00 గంటలకు వసంత నవరాత్రుల 'పూర్ణాహుతి', 'ఉత్సవ సమాప్తి' కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 11:00 గంటలకు శ్రీరాములవారి పట్టాభిషేక మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. నవరాత్రుల చివరి రోజైన శనివారం నూతన పూజా మందిరంలో ఉదయం 9:00 గంటల నుండి అమ్మవారికి కనకాంబరములు, గులాబీలతో విశేష పుష్పార్చన సేవ నిర్వహించారు. నేటి నుండి చైత్రమాస కల్యాణ బ్రహ్మోత్సవములు ప్రారంభం కానున్నాయి. ఆదివారం ఉదయం 8:00 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు మంగళస్నానములు, వధూవరులుగా అలంకరించుటతో బ్రహ్మోత్సవ వేడుకలు మొదలవుతాయని ఆలయ అధికారులు తెలిపారు. చైత్రమాస కల్యాణ బ్రహ్మోత్సవములు నేటి నుండి ఏప్రిల్ 5 వరకు జరుగుతాయని ఆలయ ఈ.ఓ వి.కె. శీనానాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) తెలిపారు. అంకురార్పణ నేటి ఉదయం 8:00 గంటలకు మంగళస్నానాలు, సాయంత్రం 4:00 గంటలకు విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణం జరుగుతాయని, ఈ నెల 31న రాత్రి 10:30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దివ్య కల్యాణ మహోత్సవం జరుగుతుందని, రాత్రి 7:00 గంటలకు 'రాయబారము' (ఎదుర్కోలు ఉత్సవం) ఉంటుందని, వాహన సేవలు (సాయంత్రం 5:00 గంటలకు) ఈ నెల 29న వెండి పల్లకీ సేవ, ఈ నెల 30న రావణ వాహన సేవ ఈ నెల 31న నంది వాహన సేవ, ఏప్రిల్ 1న సింహ వాహన సేవ, ఏప్రిల్ 2 న వెండి రథోత్సవం, ఏప్రిల్ 3 న సాయంత్రం 5:00 గంటలకు కృష్ణా నదిలో స్వామి వార్ల 'నదీ విహారం' (తెప్పోత్సవం) నిర్వహిస్తారని ఈ.ఓ, చైర్మన్ లు తెలిపారు.

# భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి కి ప్రధాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**- తుమ్మల అభివృద్ధి బాట, మన్యం ప్రగతి బాట**

**- రహదారులు బ్రిడ్జిల నిర్మాణంతో ఏజెన్సీ వెలుగు చుక్కగా నిలిచిన తుమ్మల**

**- ఏజెన్సీ ఆదివాసులను రహదారులతో నాగరికతవైపు నడిపించిన తుమ్మల**

**- గోదావరి శబరి నదులపై హై లెవల్ బ్రిడ్జిలతో ఐకాన్ గా నిలిచిన తుమ్మల**

**- తాలిపేరు వద్ద బ్రిడ్జితో చర్ల వెంకటాపురం వాజేడు మండలాలను భద్రాద్రితో అనుసంధానం**

**- కూనవరం వద్ద శబరి గోదావరి సంగమ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణంతో చరిత్రలో నిలిచిన తుమ్మల**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: నాడు తెలుగుదేశం హయాంలో ఎన్టీఆర్ చంద్రబాబు క్యాబినెట్ లో భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి కి పాటుపడ్డ తుమ్మల నాగేశ్వరరావు.గతంలో కేసీఆర్ క్యాబినెట్ లో,ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో భద్రాద్రి నీ ప్రగతి బాట పట్టించిన మహర్షి తుమ్మల. భద్రాద్రి ఏజెన్సీతో ఓడిషా, ఛత్తీస్ ఘడ్ మహారాష్ట్ర తో జాతీయ రహదారులకు నాంది పలికారు. మానవ వికాసం గ్రామీణాభివృద్ధి ఉద్దేశించి రహదారులతోనే సాధ్యం అని నమ్మిన మంత్రి తుమ్మల. ఏజెన్సీ ప్రాంతం ఎక్కడైనా ఏజెన్సీలో ఆదివాసులు విద్యా వైద్యం అందక ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు దక్కక, అభివృద్ధికి ఆమడదూరంలో, నాగరిక సమాజానికి దూరంగా బతుకుతున్న అభాగ్యులు.ఆకలేస్తే దుంపలు రోగమొస్తే చెట్ల పసర్లు,జాతరొస్తే జీలుగ కల్లు కష్టమొచ్చినా సంతోషమైనా ఆ అడవే అమ్మ వారికి.అదంతా ఏజెన్సీ లో కనపడే దుర్భర జీవన పరిస్థితులు. కానీ తరతరాలుగా హరిఘోష పడుతున్న అడవిబిడ్డల తలరాత మార్చాలను కుండు ఓ ప్రజానాయకుడు. మన్యం వాసులను నాగరిక సమాజం వైపు నడిపించాలన్నా,వారి జీవితాల్లో మార్పు రావాలన్నా మానవ వికాసం, మన్యం అభివృద్ధి కోసం రహదారుల నిర్మాణం, వాగులు నదులపై బ్రిడ్జిల నిర్మాణంతోనే సాధ్యమని, రహదారులు బ్రిడ్జిల నిర్మాణంతో ఆ ప్రజానాయకుడు అనుకున్నది సాధించగా దశాదిశ మారిన ఏజెన్సీ గా భద్రాద్రి చరిత్రలో నిలిస్తే, భద్రాద్రి ఏజెన్సీ తలరాత మార్చిన మన్యం సూర్యుడుగా మంత్రి తుమ్మల చరిత్రలో నిలిచారు.భద్రాద్రి ఏజెన్సీ తరతరాలుగా చెప్పాలంటే నాటి త్రేతాయుగం లో శ్రీరాముడు సీతమ్మ తల్లితో వనవాసం చేసిన దండకారణ్య ప్రాంతం.నాటి రోజుల్లో శ్రీరాముడికి అటవీఫలాలు నైవేద్యంగా సమర్పించిన శబరి నుంచి నేటి వరకూ ప్రిమిటివ్ ట్రైబ్స్ కు పుట్టినిల్లుగా దండకారణ్యం ఉంది.భద్రాద్రి ఏజెన్సీలో గత 40 ఏండ్లు వెనక్కి వెళితే స్వాతంత్ర్య భారతంలో ఇలాంటి వారు మన పోరుగునే అడవిలో బతుకుతున్నరంటే ఆశ్చర్యం వేసే విధంగా ఉండేది వారి జీవనవిధానం.భద్రాద్రి ఏజెన్సీలో ఆదివాసులు ముఖ్యంగా కోయలతో పాటు కొండరెడ్ల జీవన విధానం చాలా దుర్భరంగా ఉండేది.విద్యా వైద్యం లేక ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దక్కక,పౌష్టికాహారం లేక విషజ్వాలతో మన్యం మంచాన పడితే మరణమే శరణ్యం వారికి.అడవిలోనే పుట్టారు అడవిలోనే కలసిపోతున్నరు కానీ వారికి నాగరిక సమాజం లోకి రాలేని దుర్భర స్తితి.ఎందుకంటే వారి మంచిచెడులు ఆలోచించే నాయకుడు ఉండాలీ కదా. భద్రాద్రి ఏజెన్సీలో మన్యంవాసుల తలరాత మార్చడానికి ఆ భద్రాద్రి రాములోరి అంశతో పుట్టిన ఓ నాయకుడు రాజకీయాల్లో అడుగుపెట్టాక భద్రాద్రి ఏజెన్సీ తలరాత మారింది.చిన్నతనంలో కోయ గూడాల మధ్య పెరిగినోడు కదా,ఆ అడవి తల్లుల ఘోస తెల్సినోడు కదా,రాజకీయాల్లో రాగానే మంత్రి కాగానే,బుగ్గ కారులో తిరగడం కాదు,ఆర్భాటం కోసం కాదు,ప్రజాసేవ కోసం చరిత్రలో నిలవాలనుకుండు. భద్రాద్రి ఏజెన్సీ లో అడవిబిడ్డల తలరాత మార్చాలనుకుండు, మనతో సమానంగా వాళ్లు మనుషులే అని నాగరిక సమాజం గుర్తించేలా చేయాలనుకుండు,మన్యం అభివృద్ధి కి ఏదైతే చేయాలనుకుండో అది చేసి చరిత్ర పుటల్లో నిలవడమే కాదు భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి కి వెలుగుచుక్కగా మన్యం సూర్యుడిగా చరిత్రలో నిలిచారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.

### - మన్యం నాగరికతకు రహదారులే శ్రీరామరక్ష

భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, మన్యం వాసుల జీవితాల్లో మార్పులు రావాలన్నా,మన్యం నాగరికత వైపు అడుగులు వేయాలన్నా,మానవ వికాసం జరగాలన్నా రహదారులతోనే సాధ్యమని బలంగా నమ్మిండు తుమ్మల. దాంతో నాడు తెలుగుదేశం హయంలో యన్టీఆర్ చంద్రబాబుల క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల,తన నియోజకవర్గం సత్తుపల్లి అభివృద్ధి కి కాదు ముఖ్యం,అడవిలో దుర్భర జీవితాల్లో ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపాలనుకుండు తుమ్మల.ఏ నాయకుడు కూడా తుమ్మల మాదిరి ఆలోచించి ఉండరు,వారి మనస్సు గుండె చప్పుడు తెల్సిన తుమ్మల,ఏజెన్సీ వాసుల తలరాత మార్చడం కోసం దీర్ఘకాలిక ప్రణాళిక తో ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు రోడ్ కనెక్టికిటి కల్పించడం కోసం రహదారుల నిర్మాణం వాగులు వంకలపై బ్రిడ్జిల నిర్మాణంతో పాటు చర్ల మండలం తాలిపేరు వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం,గోదావరి శబరి నదులపై హై లెవల్ బ్రిడ్జి ల నిర్మాణంతో భద్రాద్రి ఏజెన్సీ లో తలరాత మార్చి మన్యం వాసులను నాగరిక సమాజం వైపు అడుగులు వేయించిండు తుమ్మల.

### - భద్రాచలం తో మూడు మండలాలను అనుసంధానం చేసిన తాలిపేరు బ్రిడ్జి

చర్ల మండలం తాలిపేరు వద్ద లో లెవల్ బ్రిడ్జి ఉండటంతో వానాకాలంలో లో లెవల్ బ్రిడ్జి మునిగి పోయేది.దాంతో చర్ల వెంకటాపురం వాజేడు మండలాల ప్రజలు భద్రాచలంకు రాకపోకలు ఆగిపోయేవి.బస్సులు నడిచేది కాదు,నాటు పడవల పై దాటినా ఎంతో కష్టమైన ప్రయాణం. అత్యవసర వైద్య సేవలు కావాల్సిన వారు,గర్బిణీల ఘోస చెప్పలేనిది. ప్రభుత్వ అధికారులు వానాకాలంలో చర్ల వెంకటాపురం వాజేడు లోనే ఉండిపోవాల్సి వచ్చేది. ఏజెన్సీలో విద్యా వైద్యం అందాలన్నా సర్కార్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాలన్నా రహదారులే కీలకంగా మారినయ్యి.ఎందుకంటే రోడ్ ఉన్నా,వాగులు వంకలు నదులపై బ్రిడ్జిలుంటే ఏజెన్సీ వాసులు మనతో సమానంగా బతికేవారు కానీ ఆ అవకాశం లేకుండా పోయింది. భద్రాద్రి ఏజెన్సీలో తరతరాలుగా రహదారుల సౌకర్యం లేక బ్రిడ్జి లు లేక ఏజెన్సీ జనం అనేక కష్టాలు పడేది. ఏజెన్సీ తలరాత మార్చాలనుకున్న తుమ్మల తాలిపేరు వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయడంతో గోదావరి కి వరదలు వచ్చినా హై లెవల్ బ్రిడ్జి కావడంతో భద్రాచలం నుంచి చర్ల వెంకటాపురం వాజేడు మండలాలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది.మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణంతో పాటు వాగులు వంకలపై అనేక కల్వర్టులు కట్టించిండు తుమ్మల. దాంతో తరతరాలుగా బాధలుపడ్డ ఏజెన్సీ వాసులకు తుమ్మల కృషితో రోడ్లు బ్రిడ్జి ల నిర్మాణం కాగా ఏజెన్సీ ప్రాంతంలోకి విద్యా వైద్యం అందడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏజెన్సీ గూడాలకు చేరువయ్యినయ్యి.దేశంలోని మిగతా ఏజెన్సీ ప్రాంతాలకు భిన్నంగా భద్రాద్రి ఏజెన్సీ లో మాత్రం అభివృద్ధి చేరువైందని, మా పాలిట దేవుడిగా తుమ్మల ఎప్పటికి గుర్తుండిపోతడని ,తుమ్మల మన్యం అభివృద్ధి సూర్యుడని ఆనందం వ్యక్తం చేస్తున్నరు ఏజెన్సీ వాసులు.

### - గోదావరి పై బ్రిడ్జిల నిర్మాణంతో అంతరాష్ట్ర రాకపోకలు

వెంకటాపురం బ్రిడ్జితో తెలంగాణ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒడిషా కు రాకపోకలు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కేసీఆర్ క్యాబినేట్ లో ఆర్.అండ్ బి శాఖామంత్రిగా చేరిన తుమ్మల కేసీఆర్ తో తనకున్న సానిహిత్యంతో భద్రాద్రి ఏజెన్సీ తలరాత మారడమే కాదు వారు కలలో కూడా ఊహించని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.భద్రాద్రి ఏజెన్సీలో ప్రధానంగా ప్రవహించే గోదావరి నదిపై వెంకటాపురం వద్ద బ్రిడ్జి నిర్మాణంతో తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల కు ఇంటర్ కనెక్ట్ బ్రిడ్జిగా నిలిచింది.

### - మిత్రుడి కిచ్చిన మాట కోసం కూనవరం బ్రిడ్జి

తుమ్మల తను చదువుకునే రోజుల్లో తన స్నేహితుడు కూనవరంలో ఉండేవాడు.తన మిత్రుని కూతురి పెండ్లి నాటికి కూనవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తనని మాట ఇచ్చిండు తుమ్మల.ఇచ్చిన మాట ప్రకారం కూనవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేసి తన మిత్రుని కూతురి పెండ్లికి హాజరైతే కూనవరం మండలం అంతా తుమ్మల లాంటి నాయకుడు ఉండాలని తరతరాలుగా పడ్డ కష్టాలకు చరమగీతం పాడిండని ఇప్పటికీ గోప్పగా చెబుతారు. ఎందుకంటే కూనవరం వద్ద శబరి గోదావరి నదుల సంగమం వద్ద బ్రిడ్జి కట్టకముందు శబరి దాటి కూనవరం వీఆర్.పురం చింతూరు మండలాల ప్రజలు భద్రాచలం రావాలంటే హరిఘోస పడేది. చంద్రబాబు పాలనలో మంత్రి గా ఉన్న తుమ్మల కూనవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేశాక ఇవాళ ఆ బ్రిడ్జి పై ప్రయాణం చేస్తుంటే ఓ పక్క శబరి మరోపక్క గోదారమ్మ సంగమ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది ఆ ప్రాంతం. ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణంతో పాటు తరతరాలుగా మా కడగండ్లు తీర్చిన తుమ్మల మా పాలిట దేవుడని కూనవరం వాసులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి ఏజెన్సీ ని నాగరికత వైపు నడిపించి,ఏజెన్సీ వాసులకు విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దక్కేలా చేసి,ఏజెన్సీ వాసుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత అక్షరాలా తుమ్మలదే.ఎందుకంటే భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి వైపు అడుగులు పడ్డదంటే దానికి కారణం తుమ్మల ముందుచూపే.ఏజెన్సీలో రహదారుల నిర్మాణంతో పాటు వాగులు వంకలపై నదులపై బ్రిడ్జిల నిర్మాణంతో రాకపోకలు ఉంటే,సహజంగానే గుణాత్మక మార్పులు వస్తయన్న తుమ్మల ప్రణాళికలు ఫలించినియ్యి.ఇపుడు ఏజెన్సీలో అన్ని సౌకర్యాలు ప్రతి ఆదివాసీ పల్లెకు అందు తున్నయంటే, కోయగూడాల్లో కొండరెడ్ల గుంపుల వద్ద ఏటు చూసినా తుమ్మల వల్ల వారి జీవితాల్లో పెనుమార్పులు వచ్చినయ్యి. తుమ్మల చిన్నతనంలో కోయగూడాల మధ్య పెరగడం,చిన్నతనంలో దారులు లేక పొలాల గట్ల మీద బడికి వెళ్లడానికి పడ్డ పాట్లు,అత్యవసర వైద్యం అందక కళ్లెదుటే ఆగిన గుండెలు చూసి,రాజకీయాల్లోకి వచ్చాక నేను నా కుటుంబం అనే స్వార్ధానికి తావులేకుండా ,భద్రాద్రి రాముల వారి ఆశీస్సులతో పుట్టిన కారణ జన్ముడిలా నాడు యన్టీఆర్ చంద్రబాబు తర్వాత కేసీఆర్ క్యాబినెట్ లో ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల తన రాజకీయ జీవితంలోనే కాదు చరిత్రలో నిలిచేలా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి చేసిన పనులు చరిత్ర ఎన్నటికి మరువదు.ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు. మంత్రిగా అధికార దర్పం అనుకోలేదు. ప్రజా సేవ కోసం ఆ రాములోరి ఆశీస్సులతో ఆ శ్రీరాముడు నడయాడిన దండకారణ్యం అభివృద్ధి కి హనుమంతుడిలా పట్టుపట్టి రోడ్ల నిర్మాణం బ్రిడ్జిల నిర్మాణంతోభద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి సూర్యుడు గామన్యం వెలుగు చుక్కగా చరిత్రలో నిలిచారు తుమ్మల. తరతరాలుగా అడవిలోనే దుర్భర జీవితాలు గడుపుతున్న ఆదివాసుల జీవితాల్లో వెలుగులు నింపిన తుమ్మల ను తరాలు మారినా మర్చిపోలేరు. ఎందుకంటే ఆయన అడవిబిడ్డల గుండెచప్పుడు ఆయన. కోయ వాళ్ల పెద్దన్న, అడవినే నమ్ముకున్న ఆడబిడ్డలకు పెద్దన్న. తరాలు మారినా మారని జీవితాల్లో వెలుగులు నింపిన మహర్షి. రాజకీయాలంటే రాజసం కోసం కాదూ, ఆర్భాటం కోసం కాదు మిత్రమా, రాజకీయాలంటే సమాజ ప్రగతికి బాటలు వేసేలా అనాగరిక ప్రపంచంలో ఉన్న అడవిబిడ్డల జీవితాల్లో శాశ్వత మార్పుకు నాంది పల్కిన ది లెజండ్ ది గ్రేట్ లీడర్ తుమ్మల నిలువెత్తు నిదర్శనం అని చెప్పక తప్పదు మరి.

## ఆదివాసులను దూసించిన ప్రభుత్వ విఫ్,ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందళం అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి!..


**. ఆఎమ్మెల్యే తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీ సమాజానికి బెశారత్తుగా క్షేమాపణ చెప్పించి తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి!....**

**ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా డిమాండ్!....**



కూనవరం,మార్చి28(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందళం అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ & క్రిమినల్ కేసులు పెట్టాలని, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా పత్రిక ముఖంగా డిమాండ్ చేసారు.ఒరిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చి ఎస్టీ బెంతు ఒరియాలుగా చలామణి అవుతూ,తమ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న విషయాన్నీ చెప్పుకుందామని,శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందళం అశోక్ వద్దకు వెళ్ళిన ఆదివాసీ నాయకులను ఆఫ్ నాలెడ్జ్ పెలోస్, బ్లేడి బాస్టేట్స్ అంటూ అవమానకరంగా బూతులు తిట్టదమేమిటని,వెంటనే అతనిని ప్రభుత్వ విఫ్ పదవీ నుండి తొలగించి,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ&క్రిమినల్ కేసులు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ రోజు కూడా ఆదివాసుల పట్ల అగౌరవంగా మాట్లాడలేదని, టిడిపి ప్రభుత్వంలో ఇలా కులాలను దూషిస్తూ మాట్లాడే వారికి స్థానం ఇవ్వరని ఆదివాసీ సమాజం కోరుకుంటుందని, బెశారత్తుగా ఏమ్మెల్యే అశోక్ తో ఆదివాసీ సమాజానికి క్షేమపన చెప్పించి అతనిని పార్టీ నుంచి తొలగించి పదవి నుంచి సస్పెండ్ చెయ్యాలని అనిల్ అన్నారు.వాస్తవానికి ఎమ్మెల్యే వెనకేసుకొస్తున్న వారు ఎస్టీ బెంతో ఒరియాలు కారని, ఒరిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చిన బిసి-ఎ (వడ్డి) కులానికి చెంది వారన్నారు. వీరు ఆంధ్రలో ఎస్టీ బెంతో ఒరియలుగా చలామణి కావడానికి చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే చాలా మంది ఎస్టీ బెంతో ఒరియాలుగా నకిలీ సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వీరిని ఎస్టీ జాబితాలో తీసుకు రావడానికి ఇటివలే అసెంబ్లీ డిప్యూటి స్పీకెర్ రఘురామకృష్ణం రాజుని కలిసి, ఎస్టీ బెంతో ఒరియాలుగా గుర్తించాలని ప్రభుత్వ విఫ్ బెందేలం అశోక్ కోరరారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి, ఇతర ఆదివాసి సంఘాల ప్రతినిదులు ఎమ్మెల్యేను కలిసి తమ అభ్యంతరాలు వేవనేత్తారు. తన వద్ద సరియైన సమాదానం లేక, సహనం కోల్పోయి కాపోద్రిక్తుడై ఎమ్మెల్యే బూతులు తిడుతూ రెచ్చిపొయరు. ఇది ప్రజా ప్రతినిధి లక్షణం కాదని, తక్షణమే ప్రభుత్వ విప్ పదవి నుండి పోలగించాలని కోరారు.నకిలీ బెంతో ఒరియాల విషయంలో టిసిఆర్&టిఐ, రెవెన్యూ శాఖలు జరిపిన విచారనలలో కూడా వీరు ఎస్టీ బెంతో ఒరియాలు కరని, ఒరిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చిన బిసి-ఎ (వడ్డి) కులానికి చెంది వారని గుర్తించిందని, ప్రభుత్వ విఫ్ బెందేలం అశోక్ తన రాజకీయ అధికారాన్ని ఉపయోగించి 27 వేల మంది నాన్ ట్రైబల్స్ ని అక్రమంగా ఎవస్టీలలో కలపాలని చూస్తున్నారని ఆదివాసీ జెఎసి బృందం మండిపడింది. ఎమ్మెల్యే బెందళం అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ & క్రిమినల్ కేసులు పెట్టాలని, ప్రభుత్వం కేసు నమోదు, చర్యలు తీసుకోవడంలో తాత్సారం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి ఇబ్రహీంపట్నంకు చెందిన సముద్రాల వీరభద్రరావు వారి ధర్మపత్ని శ్రీమతి శ్రీలత 1,11,116/- రూపాయల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## అన్నదాన పథకానికి విరాళం అందజేత



**విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి విజయవాడ లబ్బీపేటకు చెందిన దేవినేని రామకృష్ణ, వారి ధర్మపత్ని శ్రీమతి కనకదుర్గాంబ 1,11,116/- రూపాయల విరాళాన్ని ఆలయ దాతల విభాగానికి (ఇశీఅశీతీ జవశ్రీశ్రీ) కు అందజేసారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.**

# ఇంద్రకీలాద్రిపై స్వచ్ఛభారత్ కార్యక్రమం



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా శనివారం ఇంద్రకీలాద్రి పైన పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వి.కె. శీనానాయక్, పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. "పరిసరాల పరిశుభ్రతే పరమాత్మకు మనం అర్పించే నిజమైన సేవ" అనే నినాదంతో ఇంద్రకీలాద్రి ప్రాంగణమంతా శుభ్రం చేశారు. భక్తులకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈవో, చైర్మన్, సిబ్బందికి, భక్తులకు మార్గనిర్దేశం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని, ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంద్రకీలాద్రి పవిత్రతను కాపాడాలని ఈవో, చైర్మన్ కోరారు.

# వ్యర్ధ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- వ్యర్ధ రహిత సమాజాన్ని నిర్మించాలని పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని, శనివారం ఉదయం వాంబే కాలనీలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతినెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుపుకుంటున్నామని ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ నగరపాలక సంస్థ వేరే రాష్ట్రాలలో నగరాల కంటే ఒక అడుగు ముందుంటుందని, ఈ నెల స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అంశం " వ్యర్ధ రహిత సంస్థలు" గా ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుపుకుంటున్నామని అన్నారు. వ్యర్ధ రహిత సంస్థలుగా విజయవాడ నగరపాలక సంస్థ ఉండాలంటే ప్రతి ఒక్క సంస్థ అవి పాఠశాలలు కావచ్చు ఉద్యోగ వ్యవస్థలు కావచ్చు నగరంలో ఉండే ప్రతి ఒక్క సంస్థలో వ్యర్ధాలను సక్రమంగా నిర్వహించటం అని అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం వల్ల చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు అన్ని అంశాలపై అన్ని విధాలుగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అక్కడికి వచ్చిన వారికి యాంటి లార్వే ఆపరేషన్లు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణహితమైన వస్తువులనే వాడటం, ఇంటిలోనే ఎరుగలను తయారు చేసుకోవడం, మిద్దె పైన కూరగాయలను పండించడం వంటి అంశాలపై అవగాహన కల్పించే స్టాల్స్ ను పరిశీలించారు. వ్యర్ధ రహిత సంస్థల కొరకు ప్రజలందరికి అవగాహన కల్పించే విధంగా ర్యాలీ ద్వారా నినాదాలతో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం ర్యాలీని కమిషనర్ ధ్యాన చంద్ర జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, విద్యార్థులు, వ్యర్ధాలను ఎలా నిర్వహించాలి, తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేయాలి అంటే అంశాలపై నినాదాలతో ఆ ప్రాంతంలో గల సంస్థలకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్‌కె. ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం. విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సి డి వో జగదీశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టపర్తి నారాయణచార్యులకు ఘన నివాళులు



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పుట్టపర్తి నారాయణచార్యులు జయంతి సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్)ఏ. రవీంద్రరావు పుట్టపర్తి నారాయణచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి, సిబ్బందితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్ర రావు మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణచార్యులు తెలుగు సాహిత్య రంగానికి చేసిన సేవలు అపారమని తెలిపారు. వారి రచనలు సాంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తూ, భాషా వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశాయని కొనియాడారు. యువత ఆయన రచనలను అధ్యయనం చేసి, సాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొని పుట్టపర్తి నారాయణచార్యులకు నివాళులర్పించారు.

# ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 30న 2256 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాం

: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- పేద మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన టిడ్కో గృహాల అప్పగింత కార్యక్రమం ఈ నెల 30న 2256 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అధికారులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ నగర్, జక్కంపూడి పర్యటించి క్షేత్రస్థాయిలో కార్యక్రమ నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఈ నెల 30 సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే టిడ్కో గృహాల అప్పగింత కార్యక్రమాలకు వచ్చే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, పేద, మధ్యతరగతి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2256 టిడికో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్న నేపథ్యంలో అధికారులు తమకు కేటాయించిన విధుల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్ ) డాక్టర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె ప్రభుదాస్, కె. షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్రీధర్, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, టిడ్కో సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యర్థరహిత సంస్థలు మనందరి బాధ్యత




విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- వ్యర్ధ రహిత సంస్థలు మనందరి బాధ్యతని విజయవాడ నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఏ యూ బి శర్మ అన్నారు. శనివారం ఉదయం సర్దార్ కాటన్ స్కూల్ క్రాంబే రోడ్ లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమం ప్రతినెల జరుపుకుంటున్నామని ఈనెల వ్యర్ధ రహిత సంస్థలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయగా ప్రజలందరికీ వ్యర్ధ రహిత సంస్థల గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ప్రతి సంస్థలో వ్యర్ధాలు లేకుండా ఆ సంస్థ బాధ్యత వహించే వ్యర్ధ నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 1 సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి సంస్థ వ్యర్థ నిర్వహణ ఖచ్చితంగా చేయాలి

: గద్దె రామ్మోహన్




విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- ప్రతి సంస్థ వ్యర్థ నిర్వహణ ఖచ్చితంగా చేయాలని తూర్పు గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమాన్ని సర్కిల్ 3 పరిధిలో నాగార్జున నగర్, వియంసి పార్క్ వద్ద జోనల్ కమిషనర్ కే.షమ్మీ శనివారం ఉదయం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, సుస్థిరంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమైన అడుగని తెలిపారు. ప్రజల సహకారం లేకుండా ఈ కార్యక్రమం విజయవంతం కావడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేవలం ఇంటిని కాకుండా వారు పని చేసే సంస్థల్లో కూడా ఎటువంటి వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ పురోగతికి ముఖ్యంగా విజయవాడ నగరపాలక సంస్థ పురోగతికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే. షమ్మీ తో పాటు నగరపాలక సంస్థ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్ , సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం: కె.నాగుల్‌మీరా



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం దోహదపడుతుందని రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో ప్రతి వారం పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంను 51వ డివిజన్ శ్రీ తేలప్రోలు రాజా హైస్కూల్ వద్ద అప్పలస్వామి వీధి లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బొప్పన భవ కుమార్ , జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎంఎస్ బేగ్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఆశ , నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్‌కుమార్ తదితరులు ప్రజల నుంచి సమస్యలతో కూడిన వినతిపత్రాలు స్వీకరించి అక్కడే ఉన్న అధికారులకు అందజేశారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి పార్టీలు టిడిపి, జనసేన, బిజేపిలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజా శ్రేయస్సు కాంక్షించే గొప్ప నాయకుడు అన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల దగ్గరకు ప్రభుత్వం వెళ్లాలని, సమస్యలను ప్రజా దర్బార్ వేదికగా తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి వారం జరుగుతోందని, ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రజా సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. అధికారులతో కలసి జరిగే ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల ధరకాస్తులు, ఆరోగ్య పరమైన సమస్యలు, ఇలా అనేక ప్రజా సమస్యలను ప్రజలు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియజేయగా ఆయా సమస్యలను నాయకులు అప్పటికప్పుడే అధికారులకు తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమతరావు, జిల్లా కార్యదర్శి పిళ్లా శ్రీనివాసరావు, 51 డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు , ప్రధాన కార్యదర్శి బేవర రవి , మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ పాల మాధవ, మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి , పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు షేక్ నసీమ, ప్రధాన కార్యదర్శి పితాని, తదితరులు పాల్గొన్నారు

# అమరావతి రాజధాని ఆంధ్రుల ఆకాంక్ష

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు




విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- అమరావతి రాజధాని ఆంధ్రుల ఆకాంక్ష అని, అప్పట్లో మూడు రాజధానుల నిర్ణయాన్ని తను వ్యతిరేకించానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో సమావేశంలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై అసెంబ్లీలో శనివారం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఏపీ భవిష్యత్తును నిర్ణయించే చారిత్రక తీర్మానం అమరావతి రాజధానికి చట్టబద్ధత అన్నారు. 2019 నుంచి 24 వరకు అప్పట్లో దురదృష్టవశాత్తు తను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని అన్నారు. అప్పట్లో ఇదే సభలో మూడు రాజధానుల గురించి ప్రస్తావించగానే భస్మాసురుడు తన నెత్తిన తనే చెయ్యి పెట్టుకుని నాశనం అయిన చందంగా ఇది జగన్ పతనానికి దారి తెస్తుందని చెప్పానన్నారు. ఇదిలా ఉంటే మూడు రాజధానులు అంశంపై జగన్మోహన్ రెడ్డి నివాసంలో కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్యేలు, ప్రముఖులతో జరిగిన సమావేశంలో కూడా తాను ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించానని అన్నారు. అమరావతిని చంపటం సరైన నిర్ణయం కాదని, ఇది వైసీపీని తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించినట్లు వివరించారు. 2018లో కూడా వైసీపీలో చేరేముందు కూడా జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిలో మార్పు లేదని తను ఇల్లు ఇక్కడే కట్టుకుంటున్నానని, చంద్రబాబు కే ఇక్కడ సొంత ఇల్లు లేదని చెప్పారన్నారు. దీన్ని తను ఆ సమావేశంలో ప్రస్తావించగా అంబటి రాంబాబు కూడా జగన్మోహన్ రెడ్డి ఇంట్లో ఉండి ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తావా? అని తనను వారించినట్లు పేర్కొన్నారు. మల్లాది విష్ణు కూడా తన నిర్ణయాన్ని ఏకీభవిస్తున్నట్లు సమర్ధించారని అన్నారు. ఇదే సమావేశంలో ఇప్పటి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి పార్థసారథి కూడా ఉన్నారని గుర్తు చేశారు. అమరావతిని రాజధానిని తరలించడానికి ససేమిరా అంగీకరించనని తన నిర్ణయాన్ని ఖరాఖండిగా తేల్చి చెప్పినట్లు స్పష్టం చేశారు. ఈ విషయంపై అదే రోజు సాయంత్రం తన తండ్రి వసంత నాగేశ్వరరావు కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని చెప్పారని అన్నారు. కానీ అప్పట్లో తను రాజీనామా చేస్తే దీనిపై రెఫరెండం పెట్టి జగన్మోహన్ రెడ్డి తనకున్న అధికార బలంతో, డబ్బుతో ఉపఎన్నికలో వేరే అభ్యర్థిని గెలిపిస్తే మళ్ళీ అమరావతికి తీవ్రనష్టం కలిగిస్తుందని, అందువల్లే తను రాజీనామా చేయలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. ఏపీలో ఉన్న డబ్బు అంతా ఊడ్చి పెట్టి అమరావతిని అభివృద్ధి చేస్తున్నారని అప్పట్లో చంద్రబాబు పై దుష్ప్రచారం చేశారని అన్నారు. ఒక దార్శనికుడిని నమ్మి 34వేల ఎకరాలు రైతులు ఆయన చేతిలో పెట్టారంటే సీఎం చంద్రబాబు విజనరీ, రైతులకు ఆయనపై ఉన్న నమ్మకానికి అద్దం పడుతోందన్నారు. అమరావతి రాజధాని వల్ల రూ.14వేల కోట్ల కంటే మరింత ఎక్కువగా ఆదాయం వస్తుందన్నారు. తెలంగాణాకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగుళూరు తరహాలో నవ్యాంధ్రప్రదేశ్ కు అమరావతి నిలుస్తుందన్నారు. మూడు రాజధానులు అంటే ఒక అయోమయం అని, ఇది ఒక వంచన అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణతో పరిశ్రమలు నెలకొల్పడంతో విస్తారంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, కేంద్రం సహకారంతో, కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి అభివృద్ధి చెందాలని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, రాజధాని రైతుల కలలు నెరవేరాలని వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

# పన్ను చెల్లింపులకు ఆదివారం కూడా సచివాలయాలు అందుబాటులో ఉంటాయి

: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కల్పించిన ఆస్తిపన్నుపై 50 శాతం వడ్డీ రాయితీ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవడానికి ఈ నెల 31 చివరి తేదీ కావున క్యాష్ కౌంటర్లలో రద్దీ ఎక్కువగా ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం ఆదివారం సచివాలయాలు ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి మరియు ఖాళీ స్థల పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని పొందటానికి నగరంలోని క్యాష్ కౌంటర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉండటమే కాకుండా ప్రజల సౌకర్యం సచివాలయాలు కూడా ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావున ప్రజలందరూ పన్ను చెల్లింపులకు నగర పరిధిలో గల 286 సచివాలయాల్లో కూడా చెల్లించవచ్చని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని, ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విన్నవించారు.

# గన్నవరం నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దాలి


-గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

-గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్య



గన్నవరం, మార్చి 28( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఓటర్ల జాబితాలో మృతుల ఓట్లను తొలగించి, తప్పులను సరిదిద్దాలని గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎ.ఇ.ఆర్.ఓ. కె.శివయ్య దృష్టికి తీసుకువచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి, గన్నవరం తహశీల్దారు కె.వి.శివయ్య అధ్యక్షతన నియోజకవర్గంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా తాజా పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా కె.వి.శివయ్య మాట్లాడుతూ శనివారం నాటికి గన్నవరం నియోజకవర్గంలో 2,81,985 మంది ఓటర్లుగా నమోదయ్యారని, విజయవాడ రూరల్ మండలంలో 90,403 మంది, గన్నవరం మండలంలో 75,148, బాపులపాడు మండలంలో 72,310, ఉంగుటూరు మండలంలో 44,124 మంది ఓటర్లుగా నమోదయ్యారని మొత్తం నియోజకవర్గంలో ప్రస్తుతం 307 బూత్ లు ఉన్నాయని, 1200 ఓటర్లు దాటిన బూత్ లకు కొత్తగా 20 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపామని, ఏప్రిల్ 1కి 18 సం.లు నిండిన యువ ఓటర్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఫారం-6 ద్వారా బి.ఎల్. ఓ.లకు సమర్పిస్తే కొత్తగా ఓటర్లు ఓటు నమోదు చేయటానికి అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, సర్ మ్యాపింగ్ నియోజకవర్గంలో 60 శాతం పూర్తయిందని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని 4 మండలాల్లో 4 వేలకు పైగా మృతుల ఓట్లు ఓటర్ల జాబితాలో నమోదై వున్న విషయం మా దృష్టికి వచ్చిందని వీటిని నియోజకవర్గంలోని 307 బూత్ లలో బి.ఎల్.ఓ.ల ద్వారా సుమోటోగా స్వీకరించి తొలగించాలని, అక్కడక్కడ పోలింగ్ బూత్ ల ఏరియాల వారీగా వున్న తప్పులను సరిదిద్దాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పల్లె కార్తీక్ (జనసేన), కాట్రగడ్డ రామచంద్ర జోషి (సి.పి.ఐ.), ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు కె.లక్ష్మీనాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అడవిలో చెలరేగుతున్న మంటలు



మహానంది, నేటి శుభోదయ ::: మహానంది పుణ్యక్షేత్రం ఆవరణలో గత కొద్ది రోజుల క్రితం అడవిలో నామాల తిప్పకు మంటలు ఎగిసిపడడంతో అధికార యంత్రాంగం కదిలి మంటలను అదుపులోకి తెచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు తాజాగా ఆలయ పరిపాలన భవనం వెనుక ఉన్నటువంటి తాటిమాను తీప్పకు మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడుతుండడం చూసి భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఓ పక్క వన్యప్రాణుల అరుపులు వినిపిస్తున్నాయని స్థానికులు, భక్తులు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నల్లమల అడవిలో ఎగసిపడుతున్న మంటలను ఆర్పివేయాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో..అట్టహాసంగా

కోటికేశవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ... !




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచి మూడే సింధు దివ్య కామేష్, ఎంపిటిసి నేతల బుజ్జి లక్ష్మణ్ జ్యోతి ప్రజ్వలన చేసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూత్ ప్రెసిడెంట్ దేగల మహంకాళి రాజు, వైస్ ప్రెసిడెంట్ గుడాల చిన్ని బాబు, జనరల్ సెక్రెటరీ నలమాటి రాజు, జాయింట్ సెక్రెటరీ నక్కపల్లి విజయకుమార్, కోశాధికారి గుడాల రమేష్ తదితరులు గ్రామ పెద్దలు, ఎస్సీ నాయకుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు కోర్పు నరేంద్ర కుమార్, మాజీ సర్పంచ్ ముంద్రు శ్రీరామమూర్తి, అడపా గంగరాజు, ములగాడ గాంధీ, నూలు అర్జున్, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తొలిసారి భారీ గజమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీనియర్ నాయకుడు మూడే కామేష్, కూరపాటి రవికుమార్, మాజీ సర్పంచ్ గుడాల పెద్ద చిన్నయ్య, జనసేన పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకపల్లి రాజు తదితరులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్ల అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని, రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను వక్తలు వివరించారు. కార్యక్రమంలో గుడాల వీరవేంకట సత్యనారాయణ, జల్లూరు వీర్రాజు, గొట్టుముక్కల అజయ్ కుమార్, కొమనాపల్లి గంగరాజు, ఆర్గనైజింగ్ కమిటీ, ఎస్సీ యూత్, అంబేద్కర్ యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కె. రవికుమార్




విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా టి.డి.పి 64వ డివిజన్ అధ్యక్షులు కె.రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం సుబ్బారెడ్డి ఎలిమెంటరీ స్కూల్ వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం పై స్కూల్ పిల్లల్లో ఎవర్నెస్, ప్రజల్లో అవగాహన కలిగిస్తూ ర్యాలీ ముందుకు కొనసాగింది. అనంతరం కంట్రిక బస్ స్టాప్ సెంటర్లో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, సుస్థిరంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమైన అడుగని తెలిపారు. ప్రజల సహకారం లేకుండా ఈ కార్యక్రమం విజయవంతం కాదని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేవలం ఇంటిని కాకుండా వారు పని చేసే సంస్థల్లో కూడా ఎటువంటి వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ పురోగతికి ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్ కె బాబు, యూనిట్ ఇన్చార్జి కొమరి రాజేష్, సీనియర్ నాయకులు కంకణాల బాబు, నల్లి పోగు కన్నా, సచివాలయం సిబ్బంది, స్కూల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో హజ్ యాత్రికుల రెండో విడత శిక్షణ తరగతులు ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్**

**యాత్రికులకు దిశానిర్దేశం చేసిన ముఫ్తీ షాజహాన్, డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్**



నేటి శుభోదయ నంద్యాల, నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర )మార్చి 28:నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు 2026-2027 సంవత్సరానికి గాను హజ్ యాత్రకు ఎంపికైన భక్తుల కోసం రెండవ విడత శిక్షణ తరగతులను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణను ప్రారంభించారు.శిక్షణ తరగతుల్లో భాగంగా ముఫ్తీ షాజహాన్ హజ్ యాత్రికులకు వస్త్రధారణ (ఇహ్రామ్), పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు యాత్రలో అనుసరించాల్సిన పద్ధతులపై విపులంగా వివరించారు. భక్తులకు అర్థమయ్యే రీతిలో ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ అద్భుతంగా బోధించారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది ప్రతి ముస్లిం జీవితంలో ఒక అత్యున్నతమైన మరియు పవిత్రమైన ఘట్టమని తెలిపారు . అల్లాహ్ పిలుపు మేరకు హజ్ యాత్రకు ఎంపికైన నంద్యాల నియోజకవర్గ భక్తులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. హజ్ యాత్రలో పాటించాల్సిన నియమ నిబంధనలు క్లిష్టంగా ఉంటాయని, అందుకే ఇక్కడ ఇచ్చే శిక్షణ తరగతులను ప్రతి యాత్రికుడు క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని సూచించారు. సరైన అవగాహన ఉంటేనే అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు పూర్తి



చేసుకోగలరని తెలిపారు. యాత్ర సమయంలో క్రమశిక్షణతో ఉండి, మన దేశ గౌరవాన్ని కాపాడాలని కోరారు. పవిత్ర మక్కా, మదీనా సందర్శన సమయంలో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని యాత్రికులను కోరారు. హజ్ యాత్రికులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం మరియు పార్టీ పరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ హజ్ యాత్రికుల సందేహాలకు తగిన సమాధానాలు ఇచ్చారు. విమానం ఎక్కినప్పటి నుండి యాత్ర పూర్తి చేసుకుని తిరిగి వచ్చే వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల (ఇరాన్-ఇజ్రాయిల్-అమెరికా ఉద్రిక్తతలు) నేపథ్యంలో, అల్లాహ్ కరుణాకటాక్షాలతో యాత్రికులందరూ సురక్షితంగా హజ్ యాత్ర పూర్తి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ విద్యాసంస్థల పరిపాలన అధికారి రఫీ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్, అబ్దుల్ హాజీ మౌలానా, ముల్లా మహబూబ్ బాషా, రషీద్, హజ్ కమిటీ సభ్యులు, ఆర్కే ఫంక్షన్ హాల్ యాజమాన్యం మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో 30న పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా నేటి శుభోదయనంద్యాల,:నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర )మార్చి 28:-ఈనెల 30వ తేదీ సోమవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఉదయం టిడ్కో గృహాల ప్రారంభోత్సవం, మధ్యాహ్నం పి-4 కార్యక్రమం నిర్వహణ ఉండటంతో పీజీఆర్ఎస్‌ను రద్దు చేయాల్సి వచ్చినట్లు ఆమె వెల్లడించారు. అయితే, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ పట్టణాలు, మండల తహసీల్దార్ కార్యాలయాలలో పీజీఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను సంబంధిత కార్యాలయాల్లో ప్రత్యక్షంగా సమర్పించవచ్చని, లేదా ఆన్లైన్‌లో ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా వినతులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి అనవసరంగా నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## హెల్మెట్ ధరించండి - మీ అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోండి

**బాపట్ల పట్టణ సీఐ రాంబాబు**




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) మార్చ్ 28 ట్రాఫిక్ రూల్స్ పాటించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు దయచేసి తలకు హెల్మెట్ ధరించకుండా ఎవరు వాహనాన్ని నడపకండి ప్రమాదాల బారిన పడి ప్రాణాలపైకి తెచ్చుకోకండిహెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి మద్యం సేవించి వాహనం నడపరాదు హెల్మెట్ దరిద్దాం కుటుంబానికి అండగా ఉందాం హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం నిర్లక్ష్యం వద్దు హెల్మెట్ ముద్దు కొంచం ఆలోచించండి హెల్మెట్ ధరించండి ప్రమాద జరిగిన సమయంలో కేవలం హెల్మెట్ లేని కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. నిర్లక్ష్యం వహించకుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించాలని మనవి వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించలిసెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు మీ ఎదురుగా వెళ్తున్న వాహనం నుండి దూరం పాటించండినిర్లక్ష్యపు డ్రైవింగ్ మీకే కాదు మీ ఎదుటివారికి కూడా ప్రమాదం బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ జగదీష్ నాయక్ నేతృత్వంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో చీల్ రోడ్డు సెంటర్ వద్ద శనివారం హెల్మెట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సిఐ




రాంబాబు విద్యార్థులకు, వాహనదారులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ...హెల్మెట్‌లు తలకు రక్షణ కవచంగా పనిచేస్తాయి, తలకు తీవ్రమైన గాయాలు మరియు మరణాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి అని పేర్కొన్నారు, హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. అలాగే అతివేగంతో వాహనాలు నడపరాదని పట్టణ పరిధిలో వాహనాలు అతివేగంగా నడుపుకుంటూ వెళ్లరాదని వాహనదారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్, ఉమెన్ ఎస్సై నస్రీన్, పోలీస్ సిబ్బంది,వాహనదారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 'ఆర్డీటీ'పై మాట నిలబెట్టున్నాం

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**-కూటమి ప్రభుత్వం చొరవతో విదేశీ నిధుల రెన్యూవల్ పునరుద్ధరణ**
**-సేవా కార్యక్రమాలతో పేదలకు ఎంతో మేలు**
**-సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు**
**-వైసీపీకి క్రెడిట్ చోరీ అలవాటే...**
**-మీడియా పాయింట్ లో మంత్రి సవిత విసుర్లు**




అమరావతి, మార్చి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అనంతపురంలోని రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను పునరుద్ధరిస్తూ మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్ కు సహకరించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ ఆవరణలో ఉన్న మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, బంగారు శ్రావణితో కలిసి ఆమె మాట్లాడారు. 60 ఏళ్ల నుంచి ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ, సామాజిక సేవలు అందిస్తోందన్నారు. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూములిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు.

### మాటనిలబెట్టుకున్నాం

ఆర్డీటీ నిధుల సమీకరణలో సాంకేతిక అంశాల కారణంగా విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ) నిలిచిపోయిందని మంత్రి సవిత తెలిపారు. ఇదే విషయమై తనతో పాటు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను ఒప్పించి, ఆర్డీటీ సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ) పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తరచూ మాట్లాడుతూ, ఆర్డీటీ సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ కు అనుమతులు వచ్చేలా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహననాయుడు కూడా కృషి చేశారన్నారు. ఎనిమిది నెలల కిందట ఇదే వేదిక మీద ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్ ను పునరుద్ధరించి తీరుతామని తెలిపామని గుర్తుచేశారు. చెప్పిన మాటకు కట్టుబడుతూ ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్ ను పునరుద్ధరించామన్నారు.

### వైసీపీదే క్రెడిట్ చోరీ

క్రెడిట్ చోరీకి పాల్పడడం వైసీపీకి అలవాటుగా మారిందని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. ఆర్డీటీ సేవలు నిలిపేసినా, జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, తరచూ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ, ఆర్డీటీ సేవలు పునరుద్ధించేలా చర్యలు తీసుకున్నామన్నారు. తమ వల్లే ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్ ను పునరుద్ధరించారని వైసీపీ చెప్పుకోవడం సిగ్గుచేటని మంత్రి సవిత విమర్శించారు.

# అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి, మార్చి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించ దగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అమరావతికి స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తీర్మానానికి మద్దతుగా ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత అప్పులతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు ప్రమాణా స్వీకారం చేసిన రోజున లోటు బడ్జెట్ తో పాటు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీ 2014-19 మధ్య కాలంలో అభివృద్ధి పథం వైపు దూసుకెళ్లిందన్నారు. సీమాంధ్ర ప్రజల నూతన రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు పిలుపునకు స్పందిస్తూ...రాజధాని నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు అందజేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ లో భూములు సేకరించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. చరిత్రలో ఎక్కడా ఇలా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించిన దాఖాలాల్లేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఆయన దేశంలో ముఖ్యమైన నదుల్లో జలాలు, పుణ్యక్షేత్రాలకు చెందిన మట్టిని అందజేసి అమరావతి నిర్మాణానికి అందజేసి దీవెనలు అందజేశారన్నారు.

### తీర్మానంతో భావితరాలకు భరోసా

అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని మంత్రి సవిత తెలిపారు. నవ్యాంధ్ర ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని, ముఖ్యంగా పెట్టుబడిదారుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. అమరావతి నిర్మాణంపై మాట చెప్పడమే చేసి చూపుతున్నారు సీఎం చంద్రబాబును కొనియాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించుకున్నామని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని తెలిపారు. ఒకవైపు అమరావతి రాజధానిని నిర్మిస్తూనే, మరో వైపు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలను కూడా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రాంతాల వారీగా హార్టీకల్చర్ హబ్, సిరికల్చర్ హబ్, పారిశ్రామిక హబ్, టెక్స్ టైల్స్ హబ్, లాజిస్టిక్స్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతం సంపద సృష్టించడమే కాకుండా ఉద్యోగాల కల్పనకు కీలకం కానుందన్నారు.


### జగన్ మూడు ముక్కలాటతో సర్వనాశనం

30 వేల ఎకరాల్లో అమరావతి రాజధాని ఉండాలని ఇదే అసెంబ్లీలో ప్రతిపక్షంలో కూర్చొన్న జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారని మంత్రి సవిత గుర్తు చేశారు. 'అమరావతిని నేను స్వాగతిస్తున్నాను. నేను ఒప్పుకుంటున్నాను. ఇల్లు కూడా కట్టుకున్నాను' అని ప్రజలను నమ్మించారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎక్కడ సభ జరిగినా ఇదే మాట చెపుకుంటూ వచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన అమరావతిపై మాటతప్పి, మూడు ముక్కలాట ఆట ఆడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. జగన్ తీరును ఎండగడుతూ ఆనాడు టీడీపీ, బీజేపీ, జనసేన, ప్రజా సంఘాలతో రాజధాని ప్రాంత రైతుల పెద్ద ఎత్తున నిరసన తెలిపారన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాకతో మరోసారి సుందర అమరావతి నిర్మాణ పనులు ఊపందుకున్నాయన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేయడం ద్వారా భవిష్యత్తుల్లో మరెవరూ రాజధాని కదపడానికి అవకాశం ఉండదన్నారు. తీర్మానం ప్రవేశపెట్టినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

**రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం**

**- ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం**



ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు.పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు.శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.



# డీ పౌల్ పరీక్ష సెంటర్ లో కొద్ది మందికే కాపీలు

**చదివిన విద్యార్థుల మాటేంటి.**

నేటి శుభోదయ వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర )వెలుగోడు మండల వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వెలుగోడు మండలంలో మూడు సెంటర్లను ఏర్పాటు చేసి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా పరీక్షలకు 733 విద్యార్థులు హాజరై పరీక్ష రాస్తున్నారు. అయితే వెలుగోడు పట్టణం లోని డి పాల్ పాఠశాలలో 340 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు వీరిలో కొంతమంది పలుకుబడి ఉన్న విద్యార్థులకు ఇన్విజిలేటర్లు కాపీలు అందిస్తున్నారని పట్టణంలో జోరుగా చర్చ సాగుతుంది. దీనిపై పరీక్ష నిర్వహణకులను వివరణ అడగగా అలాంటిదేమి లేదని దాటవేసే ధోరణిలో సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేశారు. దాదాపుగా 733 మంది పిల్లలు సంవత్సరాల పాటు చదువుకొని జీవితంలోనే మొదటి మెట్టు అయిన పరీక్ష రాయడానికి రాత్రింబవళ్ళు కష్టపడి చదివి సన్నద్ధమై వస్తుంటే ఈ టైంలో పలుకుబడి ఉన్నోళ్లకు కాపీలు అందించి పరీక్ష రాయనిస్తే మిగతా విద్యార్థులకు నిరాశ నిస్పృహ ఎదురవుతుందని పట్టణంలో జోరుగా చర్చ సాగుతుంది. జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పది పరీక్ష నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతిష్టమైన భద్రత మధ్య పది పరీక్షలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. స్థానిక మండల విద్యా శాఖాధికారి బ్రహ్మం నాయక్ ను వివరణ అడగగా అంతా అబద్దం అలాంటిదేమి లేదని సమాధాన మిచ్చారు.



## మంత్రి ని కలిసిన వార్డ్ ఇంచార్జ్ బుగ్గ రాముడు :



నేడు మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు విజయవాడలో నందమూరి నగర్ వైఎస్ఆర్ నగర్ బుడగ జంగాల కాలనీ ఎస్వీవై రెడ్డి స్మార్ట్ సిటీ నందు గల పలు అభివృద్ధి అంశాలపై మంత్రిగారితో చర్చిస్తున్న వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు అలాగే వార్డుకు కావలసిన డ్రైన్స్ రోడ్లు వీధి దీపాలు మంచినీటి సౌకర్యం జంగిల్ క్లియరెన్స్ తదుపరి అంశాలపై ఉన్నతాధికారులకు చెప్పి త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్.

## భక్తిశ్రద్ధలతో సీతారామస్వామి రథోత్సవం పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి



విజయవాడ, మార్చి 28 (నేటి శుభోదయ):- విజయవాడ పాతబస్తీ కోమల విలాస్ సెంటర్‌లోని శ్రీ నగరాల సీతారామస్వామి దేవస్థానం లో శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నిన్న స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా జరగగా, శనివారం భక్తుల కోలాహలం, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి మహారథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ విశేష కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం వెలంపల్లి భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథాన్ని లాగారు. రంగురంగుల పుష్పాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై స్వామివారు పురవీధుల్లో ఊరేగుతుండగా భక్తులు నీరాజనాలు అర్పించారు. భక్తి పారవశ్యంతో సాగిన ఈ ఊరేగింపులో భారీగా భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రాముడు నడిచిన ధర్మ మార్గం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా శ్రీ నగరాల సీతారామస్వామి దేవస్థానంలో జరిగే ఈ రథోత్సవంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని, ఆ సీతారాముల ఆశీస్సులతో నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 'రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి శూన్యం.'

**ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపించిన ఘనత 'జక్కంపూడి' దే..'**

**- ఎమ్మెల్యే బలరామకృష్ణ వైఖరి పై వైయస్సార్సీపి నాయకులు ధ్వజం**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే తన్ని తరిమేస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరిం చారు. కోరుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మాట్లాడారు.మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు , హెల్త్ క్లినిక్ లు, రోడ్లు నిర్మాణం ఏ గ్రామం వెళ్ళినా రాజా చేసిన అభివృద్ధి కనిపిస్తాయన్నారు. రాష్ట్రంలోనే రాజానగరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలబెట్టిన రాజాపై అనుచి తమైన ఆరోపణలు మాను కోవాలని హితవు పలికారు.. ఎమ్మెల్యే స్వగ్రామమైన గాదరాడలో రాజా హయాం లో చేసిన అభివృద్ధి కంటే ఒక రూపాయి అయినా అదనంగా ఖర్చు చేశావా అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొండపల్లి దుర్గారావు ప్రశ్నించారు. తమను ఉద్యోగాల నుంచి తొలగించాలని ఎస్సీలైన చిరుద్యోగులు ఎమ్మెల్యే బలరామకృష్ణ వద్దకు వెళితే మీరు ప్రతివ్రతల అంటూ కించ పరిచే వ్యాఖ్యలు చేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు కొల్లం రాజాన రమాదేవి ఆరోపించారు. జక్కంపూడి రాజా పార్టీ నుంచి తోసేసిన కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే పంచన చేరి కారుకూతలు కూస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అడ పా కనకరాజు ఆరోపిం చారు. రాజా హయాంలో అభివృద్ధి ఏ గ్రామం వెళ్లి అడిగినా తెలుస్తుందన్నా రు. వైసిపి నాయకుడు కంటే వినయ్ తేజ మాట్లాడుతూ బూరుగుపూడి ఆవ ప్రభుత్వ భూములను అక్రమంగా లీజుకిస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్న మీ అనుచరుల అవినీతిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అలాగే పలు విషయాలపై సూటిగా ప్రశ్నించారు..కోరుకొండ జడ్పిటిసి కర్రీ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కళ్యాణం రాంబాబు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు చీర్ల ఉమామహేశ్వరి, బొరుసు బద్రీ, డివిజన్ హెడ్ నీరుకొండ బాబ్జి, తాడి హరిచంద్ర ప్రసాద్, క్రొవిడి సత్రాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6 వ తేదీ లోపు అప్లై చేసుకోండి జర్నలిస్టులకు అక్రెడిటేషన్ గడువు



వైరా నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు వివరాలు వెల్లడించారు.జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు విద్యార్హతల సర్టిఫికెట్లు ఇండిపెండెంట్ జర్నలిస్టులు కటింగ్లతో పాటు సంబంధిత ఎడిటర్ పత్రికకు వార్తలు రాసినట్లు ధ్రువీకరించే లేఖ సంబంధిత అర్హత పత్రాలను జత చేయడంతో పాటు తాము వేరే ఇతర వృత్తులలో అనగా సొసైటీ చైర్మన్, డైరెక్టర్ ప్రభుత్వ ఉద్యోగం, న్యాయవాద వృత్తి, సర్పంచ్ తదితర ఇతరత్రా ఏ పదపదవుల్లో కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ జతచేసి హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాలలో అందజేయాలని, అప్లికేషన్‌ను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై సంబంధిత అధికారులకు కఠిన చర్యలకై ఆదేశాలు ఇవ్వనున్నట్లు స్పెషల్ కమిషనర్ వెల్లడించారుఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపై చర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను సమీక్షిస్తూ, అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేసే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# పెండింగ్ మ్యుటేషన్ల క్లియరెన్స్‌కు చర్యలు అవసరం

**సేవలలో పారదర్శకతతో ప్రజల సంతృప్తి పెంపు**

**భూసంబంధిత సమస్యల పరిష్కారంపై దృష్టి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**


**నేటి శుభోదయ నంద్యాల,**




నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర )మార్చి 28:-జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలను వేగవంతంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో మండల తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ౹ా౹ా గడువు దాటి పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను ప్రాధాన్యంగా తీసుకుని వారం రోజుల్లోగా పూర్తిచేయాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని బనగానపల్లె డివిజన్‌లో 66, డోన్‌లో 21, ఆత్మకూరు డివిజన్‌లో 172, నంద్యాల డివిజన్‌లో 227 మ్యుటేషన్లు ౹ా౹ా గడువు దాటి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వీటిని త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. టెక్నికల్ సమస్యలు ఉన్న మ్యుటేషన్లను కూడా పరిష్కార మార్గాలు కనుగొని పూర్తి చేయాలని, అభ్యంతరాలు ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అవసరమైతే తిరస్కరించాలని తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియలో భాగంగా బనగానపల్లె డివిజన్‌లో 26 గ్రామాలు, డోన్‌లో 7, ఆత్మకూరులో 41, నంద్యాలలో 38 గ్రామాలు కలిపి మొత్తం 112 గ్రామాల్లో ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రీసర్వేకు సంబంధించిన పెండింగ్ అంశాలను కూడా వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి పెంచాలన్నారు. కొత్తబురుజు గ్రామంలో నెల వ్యవధిలో 74 పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం గారు లక్ష్యాన్ని నిర్ధేశించినట్లు తెలిపారు. ఈ విషయంపై డోన్ తహసీల్దార్‌ను ప్రశ్నించగా, ప్రస్తుతం 27 సర్వీసింగ్ అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్ 9వ తేదీలోగా పరిష్కరించాలన్నారు.జిల్లాలో కుల ధృవీకరణ పత్రాల కోసం మొత్తం 7,07,462 దరఖాస్తులు అందగా, 2,71,039 ఆమోదించబడ్డాయని, మిగిలిన 4,36,423 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో గణనీయమైన సంఖ్యలో కేసులు కేవలం పర్యవేక్షణ లోపం వల్ల నిలిచిపోయాయని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో మాత్రమే 15,500కు పైగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 1,28,000 మంది వలస కార్మికులకు సంబంధించిన వివరాల సేకరణలో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి, దీనికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరస్కరించబడిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించి అర్హులకు న్యాయం చేయాలి. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, డేటా ఎంట్రీలో జరిగిన పొరపాట్లను వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్కూళ్ళు, కళాశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు.



# అన్న ఎన్టీఆర్ అందరికి ఆదర్శనీయుడు అభివృద్ధికి మార్గదర్శి,,



తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక... తెలుగుదేశం పార్టీ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు.. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ ... (అమరావతి) తెలివారి ఆత్మగౌరాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన యోగ పురుషుడు నందమూరి తారక రామారావు. ఆయన పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త రక్తాన్ని ఎక్కించిన ఘనత కూడా అన్న నందమూరి తారక రామారావు కేర్ దక్కుతుంది. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహనీయులు నందమూరి తారక రామారావు గారే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం, అన్న శ్రీ నందమూరి తారక రామారావు చేసిన విశేషంగా కృషిన్ని ఎవరూ మరిచిపోలేదు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశమంతా అన్ని రాష్ట్రాల్లో విదేశాలలో తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగగా జరుపుకుంటున్నారు .ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత రాష్ట్ర ప్రజలను రాజకీయ చైతన్యం విశేషంగా పెరిగిందన్నాది, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ నిర్వహించిన పాత్ర గర్వకారణమం, ఎన్టీఆర్ నిర్మించిన పార్టీ లక్ష్యం కోసం నా రా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో పార్టీ ముందుకు దూసుకుపోతుంది. ఎన్టీఆర్ వారసులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి లో పరుగులు తీస్తుంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పూర్వం ఈ రాష్ట్రాని 35 సంవత్సరాలు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ, పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ప్రజల కోసం కనీస అవసరాలు కూడా కల్పించకుండా, లంచగొండి తనాన్ని దౌర్జన్యాలను 'వెన్ను చట్టాలను చుట్టాలుగా రౌడీలతో రాజ్యం చేస్తూ సామాన్యుడికి న్యాయం అందకుండా చేస్తూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాలకుల వద్ద పొద్దున పెట్టిన వేళ..తెలుగునాట రామునిగా కృష్ణునిగా, కోట్లాదిమంది అభిమానుల హృదయాలను చూరగొన్న అన్న నందమూరి తారక రామారావు గారు, ప్రజల బాధలను చూసి చలించి, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడాలని సామాన్యునికి జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవాలనే ప్రజాశ్రేయస్సే పరమార్ధంగా తన కోట్లాది రూపాయల ఆదాయాన్ని సైతం పక్కన పెట్టి తెలుగు దేశం పార్టీ 1982లో స్థాపించిన మహనీయులు తొమ్మిది నెలలో అతి స్వల్పకాలంలో 23 జిల్లాల్లోను ఒక ప్రభంజనం లా కలియ తిరిగి నూతన చరిత్ర సృష్టించి ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ప్రజలకు చైతన్యం తీసుకొచ్చి 35 సంవత్సరాల కాంగ్రెస్ రాక్షస పాలన చిత్తుచిత్తుగా ఓడించి. ప్రజారాజ్యం స్థాపించిన యుగ పురుషుడు. మన నందమూరి తారక రామారావు గారు. బూజు పట్టిన సిద్ధాంతాలను పక్కనపెట్టి "పేదవాడే దేవుడిని. సమాజమే దేవాలయం అని. పేదవాడికి పెట్టడం అన్నంపెట్టే వారి కష్టాలు తీర్చడమే సిద్ధాంతంగా ఎంచుకొని. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త రక్తాన్ని ఎక్కించిన ఘనత కూడా అన్న నందమూరి తారక రామారావుకి దక్కింది. తెలుగుతల్లి కన్నీరు పెట్టకుండా పాలించడమే ధ్యేయంగా తెలుగుజాతి తల ఎత్తుకు తిరుగునట్టు చేయడమే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు మనసా. వాంఛ. కర్మ. కోరుతూ పరిపాలనకు సరికొత్త భాష్యం మన తారక రాముడు ఏపీలో చెప్పి చూపించారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు దౌర్జన్యాలకు ను ప్రజలు రాక్షస పాలన అనుభవిస్తున్నారు కాంగ్రెస్ పాలన అంతం చేసేందుకు అందుకే శ్రీ నందమూరి తారక రామారావు గారు, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఈ రాష్ట్రానికి చేసిన సేవలు మర్చిపోలేరు. .నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అనేకమంది రాజకీయ నాయకులను తయారు చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకి దక్కింది. రాష్ట్రములో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే అందేలా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. మన ప్రియతమ నేత నారా చంద్రబాబు నాయుడు, యువ నేత మంత్రి నారా లోకేష్ ల నాయకత్వం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో దేశంలో సాధిస్తున్న



ఘన విజయాలను యావత్ ప్రపంచ దుస్థితికి ఆకర్షిస్తుండటంలోనూ సందేహం లేదు. తెలుగు ప్రజల ఆత్మగౌర ప్రతిక, తెలుగు వాడి, గొంతును జాతీయస్థాయిలో వినిపించిన గీతిక, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు... పాతర్లరమేష్ , తెలుగుదేశం పార్టీరాష్ట్ర అధికార ప్రతినిధి

# బైండోవర్ బాండ్ నిబంధనలు ఉల్లంఘించిన 5 గురి పై చర్యలు

**తీసుకున్న జిల్లా పోలీస్ యంత్రాంగం**

**ఇద్దరికీ 30 రోజుల రిమాండ్, ఇద్దరికీ**

**రూ.2,00,000/- భారీ జరిమానా**

**పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయి**



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 28 :శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోముబైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే భారీ మొత్తంలో జరిమానా, లేదా రిమాండ్‌కు తరలిస్తాం అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోముజిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్‌నేరస్తులు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, జిల్లాలో బైండోవర్ బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన 5 గురి పై సంబంధిత పోలీస్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇద్దరికీ 30 రోజుల జైలు శిక్షా, ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ.2,00,000/- చొప్పున నగదు జరిమానా విధించడం జరిగింది.

**బైండోవర్ నిబంధన అతిక్రమించిన వారి వివరాలు:**

**రిమాండ్ విధించబడిన వారు:**

1. అంగడి గౌతమ్ ఏ బ్రూస్లీ (25 సం.లు), స్టువర్టుపురం గ్రామం, బాపట్ల మండలం
2. మెంద్రగుత్తి ప్రతాప్ (50 సం.లు), వృక్షనగర్, బాపట్ల మండలం
3. అంగడి చంద్రబాబు ఏ చంద్ర, (37 సం.లు), స్టువర్టుపురం గ్రామం, బాపట్ల మండలం.

**భారీ జరిమానా విధించబడిన వారు**

1.ఆల రాజపాల్ (26 సం.లు), 7వ వార్, రేపల్లె పట్టణం
2. చిత్రాల ఒబేదు (47 సం.లు), 7వ వార్డ్, రేపల్లె పట్టణం

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పరిరక్షిస్తూ, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో వివిధ నేరాలకు పాల్పడి, భవిష్యత్తులో కూడా నేర ప్రవృత్తిని కొనసాగించే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచమన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, వారు ఎటువంటి అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నియంత్రించడమే పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశమన్నారు. దానిలో భాగంగా అనుమానిత వ్యక్తులను, రౌడీ షీటర్స్ ను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ గారి సమక్షంలో 'బైండోవర్' చేయడం జరిగిందన్నారు. ఎవరైతే బైండోవర్ నిబంధనలను అతిక్రమిస్తారో, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాండ్ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే వారికి భారీ మొత్తంలో జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆ మొత్తాన్ని చెల్లించని పక్షంలో లేదా నేర ప్రవృత్తిని వీడని పక్షంలో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోమని స్పష్టం చేశారు.బైండోవర్ నిబంధనలు అతిక్రమించి, బాపట్ల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు విధించిన భారీ జరిమానాను సైతం చెల్లించకుండా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న స్టువర్టుపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడి గౌతమ్ ఏ బ్రూస్లీ (25 సం.లు), మెంద్రగుత్తి ప్రతాప్ (50 సం.లు), అంగడి చంద్రబాబు ఏ చంద్ర ( 37సం.లు) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు ఉత్యులు జారీ చేయడం జరిగిందన్నారు. వారి ఉత్తర్యుల మేరకు గౌతమ్, ప్రతాప్ లను వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ అరెస్ట్ చెయ్యగా, వీరికి 30 రోజుల పాటు రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ నిబంధనలో అతిక్రమించిన రేపల్లె పట్టణంలోని నివాసముండే ఆల రాజపాల్ (26 సం.లు), చిత్రాల ఒబేదు (47 సం.లు) లకు ఒక్కొక్కరికి 2 లక్షల భారీ జరిమానా విధిస్తూ రేపల్లె ఎగ్జిక్యూట్ మెజిస్ట్రేట్ వారికి షో కాస్ నోటీస్ జారీ చేయడం జరిగిందన్నారు. గతంలో వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన కంప వంశీ ఏ బాబు ను రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలకు ప్రజలందరూ సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి తెలిపి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆధ్వర్యంలో చారిత్రాత్మక ముందడుగు..నిషేధ భూములకు మోక్షం..!!

**- కోరుకొండ 22-ా చట్టం నిషేధిత భూములకు విముక్తి హర్షనీయం..!**

**- జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అడపా శ్రీనివాస్...**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి జలాల పంపిణీకి రూ. 194 కోట్ల భారీ నిధుల మంజూరు.. సీతానగరం నుండి పురుషోత్తపట్నం గ్రామం వరకు వెళ్ళడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందని.. రెండు దశాబ్దాలుగా నెరవేర్చలేని కలను 10 కిలోమీటర్లు.. పొడవునా రోడ్డును వేయించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే బలరామకృష్ణకి దక్కిందని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అడపా శ్రీనివాస్ అన్నారు. పదేళ్ల చీకటి నుండి 22-ా నిషేదిత చట్టంలో గల కోరుకొండ భూములకు విముక్తి. గత ప్రభుత్వం పదేళ్లుగా రైతులను ముప్పుతిప్పలు పెట్టిన 22-ా (నిషేధిత భూములు) సమస్యను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చిటికెలో పరిష్కరించారని ఆయన పేర్కొన్నారు. శనివారం కోరుకొండ జనసేన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల 256 ఎకరాల ప్రైవేటు భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లాయి. దీనివల్ల వందలాది కుటుంబాలు అప్పు పుట్టక, భూమి అమ్ముకోలేక ఆత్మహత్యల అంచున నిలబడ్డాయన్నారు. బలరామకృష్ణ పరిష్కారం..ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టగానే రెవెన్యూ శాఖపై ఒత్తిడి తెచ్చి, ప్రత్యేక నివేదికల ద్వారా ప్రభుత్వం నుండి తొలగింపు ఉత్తర్వులు సాధించారు. మొదటి విడతగా విముక్తి పొందిన భూమి :256 ఎకరాలు. భూమి






యజమానులకు పూర్తి యాజమాన్య హక్కులు.. బ్యాంక్ రుణాలు, రిజిస్ట్రేషన్ల సౌకర్యం. గత పాలకులకు రైతుల కష్టాలు పట్టలేదు, కేవలం భూములను లాక్ చేసి రాజకీయాలు చేశారు. కానీ ఎమ్మెల్యే పట్టుబట్టి రైతులకు భూమి హక్కు కల్పించారు. రాజానగరం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తాగునీటి కోసం భారీ నిధులను ఎమ్మెల్యే 'బత్తుల' మంజూరు చేయించారు. +.ా. మీా చీశీ. 53. 54 ద్వారా నియోజకవర్గ రూపురేఖలు మారబోతున్నాయి. మండలాల వారీగా నిధుల కేటాయింపు. రాజానగరం మండలం. రూ.194.00 కోట్లు (భారీ ప్రాజెక్ట్).. కోరుకొండ మండలం లో త్రాగు నీటి కొరకు రూ. 4.42 కోట్లు మంజూరు. సీతానగరం మండలం లో త్రాగు నీటిని సరఫరా కోతకు రూ 2.58 కోట్లు మంజూరు.. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్.. పురుషోత్తపట్నం సత్య సాయి స్కీమ్: గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ స్కీమ్ మరమ్మతుల కోసం ప్రత్యేకంగా. రూ.1.76 కోట్లు కేటాయించారు..

ఎమ్మెల్యే 'బత్తుల' పట్టుదల - గత పాలకుల వైఫల్యం..

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ని కలిసి నిధులు తీసుకురావడంలో బలరామకృష్ణ విజయం సాధించారు. గత పాలకులు గ్రామాల అభివృద్ధిని గాలికొదిలేస్తే.. ఎమ్మెల్యే 'బత్తుల' యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నారని, అభివృద్ధి అంటే మాటలు కాదని, మంజూరైన జీవోలు, రైతులకు అందిన హక్కులన్నారు. రాజానగరం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా, తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ నాయకత్వాన్ని ప్రజలంతా, మేమంతా మనస్ఫూర్తిగా బలపరుస్తున్నామని అడపా శ్రీనివాస్ పేర్కొన్నారు..

# మామ్2.. ఖుషీకి అగ్నిపరీక్ష, లెగసీకి కొత్త అధ్యాయం



దాదాపు తొమ్మిదేళ్ల క్రితం రిలీజైన మామ్ మూవీ బాలీవుడ్‌లో భావోద్వేగ ప్రధాన చిత్రంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా శ్రీదేవి తన కెరీర్‌లో అత్యంత ప్రశంసలు అందుకున్న ప్రదర్శనగా ఈ సినిమా నిలిచింది. ఇప్పుడదే సినిమాకి సీక్వెల్ రూపంలో మామ్2 సెట్స్‌పైకి రావడంతో, ఫ్రాంచైజ్‌పై మళ్లీ ఆసక్తి పెరిగింది. అయితే ఈసారి ఫోకస్ పూర్తిగా కొత్త తరం వైపు మళ్లింది. లవ్ యాపా సినిమాలోని యాక్టింగ్ కు విమర్శలు మామ్2లో మెయిన్ లీడ్ గా శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్ కనిపించనుంది. ఇప్పటికే బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమెకు ఇది అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ గా భావిస్తున్నారు. ఖుషీ గత సినిమా లవ్ యాపా రిలీజ్ టైమ్ లో ఆమె యాక్టింగ్ పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. స్క్రీన్ ప్రెజెన్స్, ఎక్స్‌ప్రెషన్స్ విషయంలో ఇంకా ఇంప్రూవ్‌మెంట్ అవసరమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో మామ్2 ఆమె కెరీర్‌కు నిజమైన టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. భావోద్వేగంతో పాటు బలమైన న్యాయపరమైన కథనం ఉండే ఈ ఫ్రాంచైజ్‌లో ఆమె పెర్ఫార్మెన్స్ ఆడియన్స్ అంచనాలను అందుకోగలదా అన్నది ఆసక్తికరంగా మారింది.




### బోనీ కపూర్ ఎమోషనల్ డెసిషన్

ఇదే సమయంలో నిర్మాతగా బోనీ కపూర్ తీసుకున్న నిర్ణయం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. తన భార్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన సినిమాకి సీక్వెల్ రూపొందించడం ఒకవైపు భావోద్వేగపూరిత నిర్ణయం అయితే, మరోవైపు వ్యూహాత్మక అడుగుగా కూడా చూడవచ్చు. మామ్ బ్రాండ్‌కు ఉన్న ఎమోషనల్ వాల్యూని కొనసాగిస్తూ, ఈ జెనరేషన్ హీరోయిన్ తో ఫ్రాంచైజ్‌ను విస్తరించాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సీక్వెల్ మాత్రమే కాదు, ఒక లెగసీని కొత్త దిశలో నడిపించే ప్రయత్నం అని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### పోలికలు తప్పవు

అయితే, ఈ ప్రాజెక్ట్ ముందున్న అతిపెద్ద సవాలు పోలికల ఒత్తిడి. శ్రీదేవి లాంటి లెజెండరీ నటి చేసిన సినిమాను ఇప్పుడు వేరే వారు చేస్తున్నప్పుడు కంపేరిజన్ ఆటోమేటిక్ గా వస్తుంది. ఆమె సృష్టించిన ఎమోషనల్ ఎఫెక్ట్ ప్రేక్షకుల మదిలో ఇంకా సజీవంగానే ఉంది. అలాంటి నేపథ్యంలో ఖుషి నటనను అదే ప్రమాణాలతో కొలవడం సహజం. ఫ్రాంచైజ్‌కు ఉన్న వారసత్వం ఒకవైపు బలం అయితే, మరోవైపు అదే అంచనాల భారంగా మారే అవకాశమూ ఉంది. కాబట్టి మామ్2 సక్సెస్ కేవలం గత జ్ఞాపకాలపై ఆధారపడదు. కథనం బలం, దర్శకత్వ దృష్టి, ముఖ్యంగా ఖుషి ప్రదర్శన.. ఈ మూడు అంశాలపై ఫలితం ఆధారపడనుంది. లెగసీని గౌరవిస్తూ, కొత్త అధ్యాయాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగితేనే ఈ సీక్వెల్ నిజమైన అర్థంలో సక్సెస్‌గా నిలుస్తుంది. లేదంటే, ఇది కేవలం ఎమోషనల్ ఎక్స్‌పెరిమెంట్‌గానే మిగిలిపోవచ్చు.




# డిజిటల్ యుగంలో కమల్- రజినీ 'ఫిల్మ్' సాహసం!

తమిళ సినీ ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన కమల్‌హాసన్, రజినీకాంత్ రీయూనియన్ ప్రాజెక్ట్ ఇప్పుడు మరో ఆసక్తికరమైన మలుపు తీసుకుంది. ప్రస్తుతానికి ఖు×=ఖగా పిలుస్తున్న ఈ సినిమాను పూర్తిగా సంప్రదాయ ఫిల్మ్ కెమెరాలతో తెరకెక్కించే యోచనలో డైరెక్టర్ నెల్సన్ ఉన్నారన్న సమాచారం ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీసింది. డిజిటల్ ఆధిపత్యం కొనసాగుతున్న ఈ రోజుల్లో మళ్లీ ఫిల్మ్ రీల్స్ వైపు తిరగడం కేవలం టెక్నికల్ డెసిషన్ మాత్రమే కాదు, దాన్నొక వింటేజ్ స్టేట్‌మెంట్‌గా కూడా భావిస్తున్నారు. నాస్టాల్జిక్ మూడ్ ను తీసుకురావాలని ప్రయత్నం 80స్, 90స్ కాలంలో సినిమాలు పూర్తిగా ఫిల్మ్‌పై తెరకెక్కేవి. ఆ కాలపు విజువల్ టెక్స్చర్, నేచురల్ గ్రెయిన్, లైట్ ఫాల్ ఆఫ్, కలర్ డెప్త్.. ఇవన్నీ కలిపి ఒక ప్రత్యేకమైన నాస్టాల్జిక్ అనుభూతిని కలిగించేవి. అదే మూడ్‌ను తిరిగి స్క్రీన్‌పైకి తీసుకురావాలన్న ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని చూడొచ్చు. ముఖ్యంగా కమల్, రజనీ లాంటి లెజెండ్స్‌తో ఈ ప్రయోగం చేయడం ఆ జెనరేషన్‌కు ఒక భావోద్వేగ అనుసంధానాన్ని సృష్టించే అవకాశం ఉంది. అనుకున్నంత ఈజీ కాదు అయితే, ఈ వింటేజ్ ప్రయత్నం అంత సులభం కాదు. ఫిల్మ్‌పై షూటింగ్ అంటే ఖర్చు ఎక్కువ, ప్రతి షాట్‌కు పరిమిత అవకాశాలు, రీటేక్స్ ఖర్చు, అలాగే ప్రాసెసింగ్ టైమ్ నుంచే ఎన్నో సవాళ్లు ఉంటాయి. డిజిటల్‌లో లభించే ఇన్‌స్టంట్ మానిటరింగ్, ఈజీ ఎడిటింగ్ ఫ్లెక్సిబిలిటీ ఇక్కడ ఉండదు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో కూడా సమయం, ఖచ్చితత్వం మరింత అవసరం అవుతుంది. ప్రస్తుత ప్రొడక్షన్ సిస్టమ్ బాగా



వేగవంతమైన నేపథ్యంలో ఈ విధానం ఎంతవరకు ప్రాక్టికల్‌గా ఉంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక సినిమాటోగ్రఫీ పరంగా చూసుకున్నా కూడా ఈ డెసిషన్ మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్ రాజీవ్ మెనన్ లాంటి వ్యక్తి ఫిల్మ్ ఫార్మాట్‌ను ఎంచుకుంటే, అది కేవలం స్టైల్ కోసం కాదని, ఒక ప్రత్యేక విజువల్ లాంగ్వేజ్ కోసమని అర్థం చేసుకోవచ్చు. ఫిల్మ్ కెమెరాల ద్వారా వచ్చే డైనమిక్ రేంజ్, స్కిన్ టోన్స్ సహజత్వం, లైట్ షాడో డెప్త్ ఈ సినిమాకు క్లాసిక్ విజువల్ టోన్‌ను ఇవ్వవచ్చు. ఇది సాధారణ కమర్షియల్ సినిమాల నుంచి భిన్నమైన అనుభూతిని అందించే అవకాశముంది. ఇక పాన్-ఇండియా కోణంలో చూస్తే, ఈ ప్రయోగం సక్సెస్ అయితే భారతీయ సినీ పరిశ్రమలో ఒక కొత్త చర్చకు నాంది కావచ్చు. డిజిటల్ వర్సెస్ ఫిల్మ్ అనే డిబేట్ మళ్లీ తెరపైకి రావచ్చు. ఇతర పెద్ద దర్శకులు కూడా హైబ్రిడ్ లేదా పూర్తి ఫిల్మ్ మోడల్‌పై ఆలోచించే పరిస్థితి ఏర్పడొచ్చు. అయితే, ఇక్కడే బజ్ వర్సెస్ రియాలిటీ ప్రశ్న ముందుకు వస్తుంది. ప్రారంభ దశలో ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయాలన్న ఆలోచన ఉన్నా, ప్రాక్టికల్ పరిమితుల కారణంగా చివరికి హైబ్రిడ్ మోడల్‌ను ఎంచుకునే అవకాశం కూడా లేకపోలేదు. భారీ అంచనాల నడుమ ఈ నిర్ణయం ఎంతవరకు అమలు అవుతుందన్నది చూడాల్సిందే. మొత్తంగా చూస్తే, కమల్-రజనీ రీయూనియన్ కేవలం స్టార్ పవర్ ఈవెంట్ మాత్రమే కాకుండా, భారతీయ సినీ సాంకేతికతలో ఒక వింటేజ్ ప్రయోగంగా నిలిచే అవకాశమున్న ప్రాజెక్ట్‌గా మారుతోంది. ఈ సాహసం ఎంతవరకు సక్సెస్ అవుతుందో రాబోయే రోజులు నిర్ణయించనున్నాయి.

# హీరోయిన్లు రైటర్లు అవుతోన్న వేళ!





వెండి తెరపై హీరోయిన్లు మాత్రమే కాదు. అవసరం మేర కలం పట్టి రచయితలు అయిన నటీమణులు కొందరున్నారు. భానుమతీ రామకృష్ణ తెలుగు సినిమా చరిత్రలో బహుముఖ ప్రజ్ఞాశాలి. భానుమతి కేవలం హీరోయిన్ మాత్రమే కాదు.. రచయిత్రి గాను సేవలందించారు. తన ఆత్మకథ 'నాలో నేను' తో పాటు అనేక కథలు, పాటలు రాశారు. ఆమె రాసిన 'అత్తగారి కథలు' అప్పట్లో ఎంతో ప్రసిద్ధి. బాలీవుడ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించారు హనీ ఇరానీ. అటుపై హీరోయిన్ గా, అనంతరం ఇండియాలోనే టాప్ స్క్రీన్ రైటర్లలో ఒకరిగా ఎదిగారు.'లమ్హే', 'ఐనా', 'డర్', 'కహో నా ప్యార్ హై', 'క్రిష్' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు కథలు అందించారు. ప్రస్తుత కాలంలో అత్యంత ప్రతిభావంతురాలైన నటి కొంకణా సేన్. 'ఏ డెత్ ఇన్ ద గంజ్' సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సౌత్ లో ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా కొనసాగిన సుహాసిని మణిరత్నం కూడా రచయిత్రిగా ముద్ర వేసారు. 'తిరుడా తిరుడా', 'ఇద్దరు' సినిమాలకు డైలాగ్స్ రాయడంలో సహకరించారు. బాలీవుడ్ హీరోయిన్ కంగన రనౌత్ కూడా రైటర్ గా, దర్శకురాలిగా రాణిస్తోన్న సంగతి తెలిసిందే. కల్కి కోచ్లిన్ వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్ మాత్రమే కాదు రచయిత్రిగా కూడా గుర్తింపు పొందారు. 'ద గర్ల్ ఇన్ ఎల్లో బూట్స్' సినిమాకు కో-రైటర్‌గా పని చేశారు. వీరి బాటలోనే నవతరం నటీమణులు కెరీర్ ని నిర్దేశించుకుని ప్రయాణం ముందుకు సాగిస్తున్నారు. కీర్తి సురేష్ ఇప్పటికే సౌత్ లో ఎన్నో సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. అంతేనా కెప్టెన్ కుర్చీ ఎక్కడానికి అమ్మడు సిద్దమవుతుంది. ఈ క్రమంలో సొంత కథలు రాయడం మొదలు పెట్టింది. సరైన కథ సిద్దమైన తర్వాత దర్శకురాలిగానూ మారడానికి రెడీ అవుతోంది.



అలాగే సమంత సొంతంగా నిర్మాణ సంస్థను స్థాపించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా డైరెక్షన్ , రైటింగ్ టీమ్తో ఎన్నో స్క్రిప్ట్ డిస్కషన్స్ లో పాల్గొంటుంది. అవసరమైన సూచనలు, సలహాలు క్రియేటివ్ గా అందించే ప్రయత్నం చేస్తుంది. తాను కూడా సొంతంగా కథలు రాసే ఆలోచనలో ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ బ్యూటీ శ్రుతి హాసన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా, గాయనిగా, మ్యూజిషియన్ గా సత్తా చాటుతుంది. అవసరం మేర సాహితి వేత్తగానూ మారిపోతుంది. ఇందులో మరింత ప్రొఫెషనల్ కావాలను కుంటుంది. డాడ్ కమల్ హాసన్ తరహాలో స్క్రిప్ట్ లు కూడా రాయాల నుకుంటోంది. వరలక్ష్మి శరత్ కుమార్ ఇప్పటికే నటిగా సత్తా చాటింది. 'సరస్వతి' సినిమాతో దర్శకురాలిగానూ ఎంట్రీ ఇస్తుంది. సక్సెస్ అయిందంటే? కెప్టెన్ కుర్చీని కంటున్యూ చేసే అవకాశాలున్నాయి. అలాగే మలయాళం బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ రైటర్ గా మారే ఆలోచనలో ఉంది.

## నయనతార న్యూ స్ట్రాటజీ
# 'బోత్ ఆర్ నాట్ సేమ్'!



నందమూరి బాలకృష్ణ -అఖండ-లో -మీరు చదివింది చట్టం..మేం నమ్మేది ధర్మం బోత్ ఆర్ నాట్ సేమ్ అన్నట్టు లేడీ సూపర్ స్టార్ నయనతార కొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోంది.

బాలకృష్ణ చెప్పిన డైలాగ్‌ని అక్షరాలా పాటిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్.. నా విషయంలో -బోత్ ఆర్ నాట్ సేమ్- అంటోంది నయన్. ఇంతకీ నయన్ ఫాలో అవుతున్న ఆ స్ట్రాటజీ ఏంటీ?..యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్‌ల విషయంలో నయనతరాత ఏ స్ట్రాటజీని ఫాలో అవుతోంది. అసలు దీని వెనకున్న అసలు కథేంటన్నదే ఆసక్తిని రేకెత్తిస్తోంది. లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న నయనతార స్టార్ హీరోలకు ఏ మాత్రం స్థాయి క్రేజ్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్‌గా పాపులారిటీని దక్కించుకున్న నయన్ ఆ క్రేజ్‌కు తగ్గట్టే సినిమాలని ఎంచుకుంటోంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూనే అప్పుడప్పుడు స్టార్ హీరోలతో కలిసి భారీ ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తోంది. ఈ విషయంలోనే నయనతార తన పంథాను మార్చుకుని వ్యవహరిస్తోందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ప్రొడక్షన్ కంపనీ, భారీ స్పాన్ ఉన్న మూవీని బట్టి తన పారితోషికం విషయంలో మార్పులు చేస్తోందట. యావరేజ్ ప్రొడక్షన్ హౌస్ అయితే ఒక రేంజ్‌లో..అదే భారీ నిర్మాణ సంస్థ, సినిమా స్థాయిని బట్టి మరో రేంజ్‌లో పారితోషికం డిమాండ్ చేస్తూ నయనతార సరికొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. అయితే అన్ని సినిమాల విషయంలో ఈ పద్ధతిని ఫాలో కావడం లేదని సినిమా స్థాయిని బట్టే పారితోషికంలో మార్పులు చేస్తోందని తెలిసింది. తెలుగులో ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన మెగాస్టార్ మూవీ -శివ శంకరవరప్రసాద్‌గారు-. ఇందులో చిరకు జోడీగా నయన్ నటించడం తెలిసిందే. అంతేనా.. అందరిని షాక్‌కు గురి చేస్తూ ఈ మూవీ ప్రయోషనల్ వీడియోల్లోనూ నటించింది. ఈ సినిమా విషయంలో నయన్ అంతగా ఇన్వాల్వ్ కావడానికి కారణం పారితోషికం అని తెలిసింది. ఈ సినిమా కోసం నయన్ రూ.6 కోట్లు తీసుకుందట. అందులో భాగంగానే ప్రమోషనల్ కంటెంట్‌లోనూ కనిపించి అందరిని ఆశ్చర్యపరిచిందట. ఇక చిరు సినిమాకు రూ.6 కోట్లు తీసుకున్న నయనతార రాకింగ్ స్టార్ యష్ -టాక్సిక్-కు వచ్చేసరికి ప్లాన్ మార్చేసింది. సినిమా బడ్జెట్, యష్ కున్న మార్కెట్, సినిమా స్థాయిని బట్టి రూ.12 కోట్లు డిమాండ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నయనతార ఫాలో అవుతున్న ఈ కొత్త స్ట్రాటజీపై ఇప్పుడు కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే రాకింగ్ స్టార్ యష్‌తో కలిసి నయనతార నటించిన -టాక్సిక్- మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే రోజు రణ్‌వీర్ సింగ్ -ధురంధర్ 2- కూడా రిలీజ్ అవుతుండటంతో రెండు సినిమాల్లో ఏది పై చేయి సాధిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# బోయపాటి శ్రీను కొత్త సినిమా.. స్టార్ హీరో గ్రీన్ సిగ్నల్

బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్ సినిమాలకు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంటుంది. కానీ, రీసెంట్‌గా వీరి నుంచి వచ్చిన 'అఖండ-2' ఆశించినంత రేంజ్‌లో మెప్పించలేదు. ఈ మూవీ తర్వాత బోయపాటి శ్రీను తదుపరి చిత్రంపై ఇప్పటి దాకా ఎలాంటి క్లారిటీ రాలేదు. భారీ బడ్జెట్ చిత్రాలను చేసేందుకు ఇష్టపడే బోయపాటికి బలమైన మార్కెట్ ఉన్న హీరో దొరకాలి. ఒక సమయంలో అల్లు అర్జున్‌తో ఒక సినిమా తీస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ, అది వర్కౌట్ కాలేదు. దీంతో బోయపాటి తన మనసుమార్చుకుని రానా దగ్గుబాటితో ఒక సినిమా తీయబోతున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ సమాచారం ప్రకారం, బోయపాటి తన రాబోయే చిత్రంలో ప్రధాన పాత్ర కోసం రానా దగ్గుబాటిని సంప్రదించాడని తెలుస్తోంది. చర్చలు ప్రారంభ దశలోనే ఉన్నాయని భావిస్తున్నప్పటికీ, ఇరువైపుల నుండి ఇంకా అధికారికంగా ధృవీకరణ రాలేదు. తన మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్‌తో రానాను మెప్పించే ప్రయత్నంలో బోయపాటి ఉన్నట్లు సమాచారం. కమర్షియల్ యాక్షన్ చిత్రాల వైపు ఆసక్తి చూపిస్తున్న రానా కూడా.. ఈ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. బోయపాటి శ్రీను కొద్దిరోజుల క్రితం ముంబై వెళ్లిన విషయం తెలిసిందే. అట్లీ మూవీ షూటింగ్‌లో ఉన్న అల్లు అర్జున్‌ను కలిసి కథ కూడా చెప్పారట. బోయపాటి చెప్పిన కాన్సెప్ట్ బన్నీకి బాగా నచ్చిందని వార్తలు కూడా వచ్చాయి. అయితే, ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీతో సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత దర్శకుడు లోకేశ్ కనకరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ తర్వాత త్రివిక్రమ్‌తో ఒక సినిమాను లాక్ చేశాడు. ఆ వెంటనే పుష్ప-3 ఎటూ ఉంది. ఈ సినిమాలన్నీ పూర్తి కావలంటే కనీసం 4ఏళ్లు పడుతుంది. అందుకే బోయపాటి మరో కథను రెడీ చేసి రానాకు వినిపించారని తెలుస్తోంది



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .